

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం

ఆదివారం 2-6-2024 పేజీలు 6


## మే నెలలో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు

### మరిన్ని రికార్డులు నెలకొల్పుతాం: పోర్టు చైర్‌పర్సన్ అంగముత్తు



**విశాఖపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** సరకు రవాణాకు సంబంధించి విశాఖ పోర్టు మే 2024లో కొత్త రికార్డుల్ని నెలకొల్పింది. 90 ఏళ్ల పోర్టు చరిత్రలో వ్యాపార భాగస్వాముల సౌజన్యంతో పోర్టు ఈ విజయాన్ని నమోదు చేసినట్టు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 221 నౌకల ద్వారా మే నెలలో 85,81,927 మెట్రిక్ టన్నుల సరకును రవాణా చేసి రికార్డును నెలకొల్పిందని, గతంలో మార్చి 2024లో 201నౌకల ద్వారా చేసిన 76,22,732 మెట్రిక్ టన్నుల సరకు రవాణాయే ఇప్పటి వరకు ఒక నెలలో రికార్డన్నారు. 48 నౌకల ద్వారా 22,35,891 మె.ట. కోల్, కోక్‌ను పోర్టు దిగుమతి చేసుకుందని, జూల్కె 2002లో 21,39,771 మెట్రిక్ టన్నుల కోల్ కోక్ దిగుమతులే అత్యధిక నిర్వహణగా ఉండేదన్నారు. 13 క్రూడ్ ట్యాంకర్ల ద్వారా 14,27,223 మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్‌ను పోర్టు నిర్వహించగా, మార్చి 2024లో చేసిన 14,24,787మెట్రిక్ టన్నులే అత్యధిక రవాణాగా ఉండేదన్నారు. అదే విధంగా కంటైనర్ సరకు రవాణాలో 53 నౌకల ద్వారా 70,539 టీఈయూల కంటైనర్లను ఎగుమతి చేసిందని, ఆగస్టు 2023లో 67636టీఈయూల కంటైనర్ల హ్యాండ్లింగే ఇప్పటి వరకు అత్యధిక కార్గో హ్యాండ్లింగ్‌గా ఉండేదన్నారు.

**బాక్సైట్‌కు సంబంధించి..**

మూడు నౌకల ద్వారా 5,04,815 మెట్రిక్ టన్నుల బాక్సైట్‌ను దిగుమతి చేసుకున్నామని, మార్చి 2024లో చేసిన 2,64,630 మెట్రిక్ టన్నుల బాక్సైట్‌ను దిగుమతులే ఇప్పటి వరకు ఒక నెలలో అత్యధిక బాక్సైట్ దిగుమతిగా రికార్డుల్లో ఉందని పోర్టు అధికారులు తెలిపారు. 17 నౌకల ద్వారా 4,37,270 మెట్రిక్ టన్నుల మ్యాంగనీస్ ఓర్‌ను రవాణా చేశామని, జూల్కె 2023లో 3,66,752 మెట్రిక్ టన్నుల సరకు రికార్డు చేశామని స్పష్టం చేశారు. 5 నౌకల ద్వారా 3,08,213 మెట్రిక్ టన్నుల లైమ్ స్టోన్‌ను దిగుమతి చేశామని, మే 2022న చేసిన 213,170 మెట్రిక్ టన్నులకే ఇప్పటి వరకు రికార్డు ఉందన్నారు. ఈ నెలలో 1405 రేక్స్‌ను సరకు రవాణా కోసం వినియోగించామని, జనవరి 2024న వినియోగించిన 1300రేక్స్ ఇప్పటి వరకు రికార్డుల్లో ఉందన్నారు. ఇదిలా మిగతా 2లో

## పాతపట్నంలో ఎవరి ధీమా వారిదే !





- కూటమిలో క్రాస్ ఓటింగ్ భయం? వైసీపీలో అంతర్గత కుమ్ములాటలు.
- భారీ ఎత్తున నగదు పంపిణీ చేసినా పైచేయి ఎవరదో ?
- ఐదు వేల వరకు క్రాస్ ఓటింగ్ జరిగిందని అంచనా?

**కొత్తూరు, జూన్ 1, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం లో తెలుగు దేశం, వైసీపీ పార్టీ లు గెలుపు పై ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాయి. నియోజ క వర్గం లో తెలుగుదేశం పార్టీ క్రాస్ ఓటింగ్ జరిగిందని సమాచారం నియోజకవర్గంలో విస్తృతం ప్రచారం సాగుతోంది. పాతపట్నం దేశం పార్టీ టిక్కెట్ కలమట కు రాకపోవడం తో పార్లమెంట్ కూటమి అభ్యర్థి రామ్మోహన్నాయుడు ఒక ఓటు, మరో ఓటు ఇతరులకు వేశారని ప్రచారం సాగుతోంది. ఎన్నికల కౌంటింగ్ తేది దగ్గర పడుతున్న కొద్దీ క్రాస్ ఓటింగ్ జరిగిందన్న ప్రచారం జోరందుకొంది.

నియోజకవర్గంలో సుమారు ఐదు వేల ఓట్లు వరకు క్రాసింగ్ జరిగిందని ప్రచారం సాగుతోంది. దేశం ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు కంటే పార్లమెంట్ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు క్రాస్ జరిగిందని పార్టీవర్గీయల్లో చర్చ జరుగుతోంది. కొత్తూరు మండలంలో నాలుగైదు గ్రామాల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లుతెలుస్తోంది. ఉదాహరణ కు చిన్నపాటి శివారు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కలమట అభిమానులు సుమారు వంద ఓట్లు పైగా సైకిల్ గుర్తుకు ఓట్లు వేయించగల ఇద్దరు చిన్న పాటినేతలు మామిడి గోవిందరావుకు మద్దత్తు ఇస్తామని పరోక్షంగా గా చెప్పగా ఆ పంచాయితీకి చెందిన మాజీ సర్పంచ్ అడ్డుకోగా వీరు వైసీపీ కి మద్దత్తు తెలియ జేయడం గమనా ర్హం. ఈ గ్రామానికి ప్రక్కన గల వైసీపీ సర్పంచ్ మామి డికి మద్దత్తు ఇస్తామని ముందుకు రాగ ఆ మాజీ సర్పంచ్ దేశం పార్టీ లోనికి రాకుండా అడ్డుకొన్నారని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. ఈ సంఘటనలు కాకుండా మండలంలో కొన్ని గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే కలమట ముఖ్య అనుచరులు కొంతమంది క్రాస్ ఓటింగ్ మిగతా 2లో

## 8 గంటలకే కౌంటింగ్ ప్రారంభం



- వీలైనంత వేగంగా ఓట్ల లెక్కింపు
- విజయనగరం ఎన్నికల అధికారి నాగలక్ష్మి

**విజయనగరం బ్యూరో, జూన్ 1, మేజర్‌న్యూస్:** నిర్ణీత సమయం 8 గంటలకే ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభిం చాలని రిటర్నింగ్ అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. కౌంటింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తాజాగా ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన ఆదేశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. 4వ తేదీ ఉదయం 8 గంటలకే పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఖచ్చితంగా ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనికోసం 7.30 గంటలకే ట్రంకు బాక్సులు లెక్కింపు కేంద్రాల్లోకి తరలించి, 500 చొప్పున కట్టలు కట్టి టేబుళ్ల వద్దకు చేర్చాలని సూచించారు. ప్రాథమిక లెక్కింపులో మొదటి రౌండ్ గంట సమయం తీసుకున్నప్పటికీ, రెండో రౌండ్ నుంచి మాత్రం 45 నిమిషాల్లో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండో దశలో చేపట్టే పోస్టల్ ఓట్ల సమగ్ర లెక్కింపు ప్రక్రియలో ఒక్కో రౌండ్ లెక్కింపు పూర్తి కావడానికి గంటన్నర కంటే ఎక్కువ సమయం మిగతా 2లో

## కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

### -రెండ్రోజుల్లో తేలనున్న భవితవ్యం -పటిష్ట భద్రత మధ్య కౌంటింగ్ -నిఘా నీడలో కౌంటింగ్ కేంద్రాలు



**పాడేరు, జూన్ 1, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సమయం దగ్గర పడింది. మరో రెండు రోజుల్లో రాజ కీయ పార్టీల అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓట్లు లెక్కింపుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. కౌంటింగ్ రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధికారులతో సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తూ భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాలో ఐరన్ గ్రిల్స్ వేయించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ప్రకాశవంతమైన విద్యుత్ దీపాలు, బారికేడింగ్ ఏర్పాటు చేసారు. కౌంటింగ్ అధికారులకు, సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్లకు వేరు వేరుగా ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేసారు. మీడియా సెంటరుకు రౌండ్ల వారీగా ఫలితాలు చేరవేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. కౌంటింగ్ కేంద్రాల చుట్టూ సిసి కెమెరాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసారు. డిగ్రీ కళాశాల మార్గంలో భారీ వాహనాల రవాణాను నిషేదించారు. అదేవిధంగా 144 సెక్షను చేస్తున్నారు. అమలు

**కౌంటింగ్ ప్రక్రియ ఇలా ..**

జిల్లాలో మూడు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. జిల్లా కేంద్రమైన పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరకు వ్యాలీ అసెంబ్లీ సెగ్మెంట్లకు పాడేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు వేరు వేరి కౌంటింగ్ మిగతా 2లో

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించండి

### -విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదు -జూన్ 6 వరకు జిల్లాలో 144 సెక్షన్ -నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు -అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ



**నర్సీపట్నం అర్బన్, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఈ నెల నాలుగున ఎన్నికల కౌంటింగ్ నేపద్యంలో అన్ని రాజకీయ పార్టీలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ అన్నారు. స్థానిక రామచంద్ర రెసిడెన్సి లో శనివారం పలు రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన శాంతి భద్రతల పరిరక్షణ- అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ నెల 4న జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని, ఈ మేరకు జిల్లా యంత్రాంగం తరపున పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. ఫలితాల వెల్లడి నేపథ్యంలో అందరూ శాంతియుతంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించరాదని హెచ్చరించారు. విజేతలు గానీ, వారి అనుచరులు గానీ విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి వీలులేదని స్పష్టం చేశారు. లెక్కింపు ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు, సంఘ విద్రోహ శక్తుల జోక్యాన్ని అరికట్టడానికి, శాంతి భద్రతలను కాపాడేందుకు జిల్లా అంతటా 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. దానితోపాటు 30 పోలీస్ ఆక్ట్ కూడా అమలులో ఉన్న కారణంగా నలుగురు వ్యక్తులు మించి ఎక్కడా గుమిగూడకూడదన్నారు. ఓట్ల లెక్కింపు రోజున రోడ్లు, బహిరంగ ప్రదేశాలలో బాణసంచా పేల్చడం, కాల్చడం పూర్తిగా నిషేధం అన్నారు. కౌంటింగ్ కేంద్రం లోపలకు మొబైల్ ఫోన్ తీసుకెళ్లడానికి వీలులేదన్నారు. శాంతి భద్రతలకు మిగతా 2లో

## కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత

### విజయనగరం జిల్లా ఎస్పీ ఎం. దీపిక



**విజయనగరం క్రైమ్, జూన్ 1, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తదుపరి జూన్ 4న ఎన్నికల కౌంటింగు చేపట్టే జె.ఎన్.టి.యు. మరియు లెండి ఇంజనీరింగు కళాశాలల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మూడంచెల భద్రతను ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక జిల్లా పోలీసు కార్యాలయంలో జూన్ 1న నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. మూడంచెల భద్రతలో భాగంగా స్ట్రాంగు రూమ్స్, కౌంటింగు కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు భద్రత విధులు నిర్వహిస్తాయన్నారు. తదుపరి ఆర్మ్ డ్ రిజర్వు, ఎపిఎస్పీ బలగాలు స్ట్రాంగు రూమ్స్, కౌంటింగు నిర్వహించే భవనాలు చుట్టూ భద్రత విధులు నిర్వహిస్తారని, తదుపరి సివిల్ పోలీసులు ... ఆఫ్ పార్టీలు పహారా కాస్తుంటాయన్నారు. ఈ ప్రాంతాల్లోకి కౌంటింగు విధులు నిర్వహించే ఉద్యోగులు, ఆథరైజేషను లెటర్స్ ఉన్న ఏజంట్లు, మీడియా వారిని మాత్రమే అనుమతిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. కౌటింగు నిర్వహించే రోజున జిల్లా వ్యాప్తంగా 144 సిఆర్పిసి అమలులో ఉన్నందున, ఎక్కడా కూడా గుంపులుగా మనుష్యులు ఉండకూడదన్నారు. అంతేకాకుండా, విజయోత్సవ ర్యాలీలు, మందుగుండు వినియోగానికి ఎటువంటి అనుమతులు లేవని స్పష్టం చేసారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీలు, మందుగుండు సామగ్రిని వినియోగిస్తే, వారిపై ఐపిసి కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి జూన్ 6 వరకు అమలులో ఉన్నందున, కౌంటింగు రోజున మిగతా 2లో

## కౌంటింగ్ సజావుగా నిర్వహించాలి

### -రిటర్నింగ్ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి -ప్రతి అంశాన్నీ వీడియో తీయించాలి -పాడేరు ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ సునీత



**పాడేరు, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఈ నెల 4న జరగనున్న కౌంటిం గ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, స్ట్రాంగ్ రూముల సీలు తీసిన దగ్గర నుండి ప్రతి అంశ0 వీడియో చిత్రీకరణ జరగాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. శనివారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మూడు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ ఆయా నియోజక వర్గాలకు అందిన ఫారం 18 (కౌంటింగ్ ఏజెంట్ల నియామకం) గూర్చి ఆరా తీసారు. వారికి గుర్తింపు కార్డులను జారీ చేయాలని, ప్రతి కేటగిరీలో గుర్తుపట్టే విధంగా ప్రత్యేక డ్రెస్ కోడ్ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజంట్లు మిగతా 2లో

## సమన్వయంతో సమస్యలు తీర్చాలి

### జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ




**శ్రీకాకుళం, జూన్ 1, మేజర్‌న్యూస్:** రానున్న వర్షాకాలం నేపథ్యంలో వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్తు శాఖలకు పని ఒత్తిడి అధికంగా ఉంటుందని ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎప్పటికప్పుడు సమస్యలను తీర్చాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ కోరారు. జడ్పీ సమావేశ మందిరంలో శనివారం ఉదయం జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య మిగతా 2లో

### ఆర్‌ఈసీఎస్ ఎండీ శ్యామలపై

## హైకోర్టు ధిక్కరణ కేసు



**అనకాపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఆర్.ఈ.సి.ఎస్ ఎం.డి గా, రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కరస్పాండెంట్ గా వ్యవహరిస్తున్న విశాఖపట్నం జిల్లా సహకార ఆడిట్ అధికారి ఎం.శ్యామల పైన హైకోర్టులో మిగతా 2లో

## మన్యం జిల్లాలో ఫిఫ్టీ ఫిఫ్టీ ఛాన్స్!

### -పార్వతీపురం, కురుపాం టీడీపీకే -సాలూరు, పాలకొండలో వైసీపీకి అవకాశాలు! -అభ్యర్థుల్లో ఉత్కంఠ రేపనున్న ఫలితాలు

**పార్వతీపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** దేశంలో ఎన్నికల రణ రంగానికి తెరపడింది. చివరి ఏడో విడత పోలింగ్ శనివారం సాయంత్రం ముగియడంతో అన్నిచోట్ల ఎగ్జిట్ పోల్ కు ఇటు ప్రసారమాధ్యమాలు అటు సోషల్ మీడియా తెరలేపాయి. ఇదిలా ఉంటే అధికార విపక్ష పార్టీలు ఎవరికి వారే తమదే పై చేయి అన్న చందంగా విశ్లేషణలు జరుపుకుంటూ తమ సొంత, సోషల్ మీడియాలో ఎవరికి వారే మేకపోతు గాంభర్యాన్ని ప్రదర్శిస్తూ క్యాడర్ మదిలో నిబ్బరం నింపేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇకపోతే పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలు ఈసారి ఎన్నికల్లో వినూత్న రీతిలో తీర్పు చెప్పారన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు పార్వతీపురం, కురుపాం ఓటర్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు అందలమెక్కించే విధంగా ఓటు రూపంలో మద్దతు తెలిపినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేటతెల్లమవుతుంది. మిగిలిన పాలకొండ సాలూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థులు జయకేతనాన్ని ఎగరవేయు నున్నట్లు అంచనాలు కనిపిస్తున్నాయి. మొత్తంగా నాలుగు నియోజకవర్గాల్లో మున్సిపాలిటీ నగర పంచాయతీ మైదాన ప్రాంతాలకు చెందిన ఓటర్లు అత్యధిక శాతం కూటమి పార్టీ వైపు మొగ్గు చూపుగా, గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన ఓటర్లు వైసిపి వైట్ నిలబడినట్లు తెలుస్తోంది.

గత ఎన్నికల కంటే అధిక శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం యువత మహిళలు మరింత ముఖ్యంగా జనసేన పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు మిగతా 2లో

## సినీ రచయిత జాలాది సతీమణి కన్నుమూత



**విశాఖపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** ప్రముఖ సినీ గేయ రచయిత కళా ప్రపూర్ణ డా. జాలాది సతీమణి ఆఘ్నేశమ్మ (82) అనారో గ్యంతో కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అస్వస్థతతో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయం త్రం కన్నుమూశారు. ప్రభుత్వ పాఠశా లలో ఉపాధ్యాయురాలిగా పని చేశారు. వీరికి ఓ కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం మధ్యా హ్నం 3. 30 గంటలకు మద్రిపాలెం పిఎఫ్ ఆఫీసు దగ్గరలో ఉన్న ప్రశాంతి నగర్‌లోని వారి స్వగృహం నుంచి అంతిమ యాత్ర ప్రారంభమై ఆర్టీసీ కంప్లేక్స్ వద్ద గల క్రైస్తవ సెమెట్రీలో అంత్యక్రియలు జరుగుతాయని ఆమె కుమారుడు జాలాది శ్రీనివాసరావు తెలిపారు.

# పాతపట్నంలో ఎవరి ధీమా వారిదే !

(మొదటి పేజీ తరువాయి)

చేసినట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి.క్రాస్ జరిగినా వైసీపీ నుండి లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు, హిరమండలం యంపిపి తూలుగు తిరుపతిరావు, వర్గీయలతో సహా మెలియాపుట్టి, పాతపట్నం, యల్ యన్ పేట,మండలాలు నుండి ఎమ్మెల్యే వ్యతిరేకులు దేశంలో చేరి గోవిందరావు మద్దత్తు తెలియజేశారు. అదేవిధంగా మాజీ వై స్ యంపిపి ఆగతముడి భైరాగి నాయుడు అనుచరులు మామిడి కి మద్దత్తు తెలియజేశారు. అధికార వైసీపీ లో పోలింగ్ తేదీ నాటికి అంతర్గత కుమ్ములాటలు ఓటింగ్ పై ప్రభావం చూపిందని పరిశీలకులు భావిస్తున్నారు.ఓటర్లకు నగదు పంపిణీ కార్యక్రమం దెబ్బ తీసిందనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.వైసీపీ నేతలు ద్వారా ఓటర్లు నగదు తాయలాలు పంపిణీ అరకొర గా సాగిందని, కొంత మంది నేతలు పార్టీ ఇచ్చిన సొమ్ము సక్రమంగా పంపిణీ చేయలేదన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి.2019 ఎన్నికలలో వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి విజయానికి వైసీపీ నేత లోతుగెడ్డతులసీ వరప్రసాదరావు, ఆయన వర్గీయులు, హిరమండలం యంపిపి వర్గీయలతో సహా పాతపట్నం, యల్ యన్ పేట, మెలియాపుట్టి మండ లాల్లో రెడ్డిశాంతి విజయానికి కృషి చేయగా పదిహేను వేల ఓట్లు మెజార్టీ లభించింది.వీరిలో కొంత మంది ఆమెకు మద్దత్తు ఇవ్వగామెజార్టీ వర్గం టిడిపి లో చేరిపోయారు.ఎవరు వెళ్ళిపోయిన జగనన్న అమలు చేసిన సంక్షేమ పతకాలతో కొద్ది ఓట్ల మెజార్టీ తో నైనా గెలుపొందు తామని.

వైసీపీ వర్గీయలు దీమా వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ తర్వాత కొత్తూరు మండలంలో వైసీపీ నేతలు ఎమ్మెల్యే రెడ్డిశాంతి వద్ద ఒకరిపై ఒకరు పిర్యాదు చేసికొన్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఈ సారి తక్కువ ఓట్లు తో నైనా గెలుపొంది పాతపట్నం గడ్డపై హ్యాట్రిక్ సాధిస్థామని వైసీపీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తుండగా, మరోవైపు కలమట పై విజయం సాధించడమే ఒక గెలుపని, మొట్టమొదటి సారిగా శాసన సభ లో అడుగు పెట్టడం తథ్యమని దేశం వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# 8 గంటలకే కౌంటింగ్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోకూడదని సూచించారు. ఈటిపిబి లెక్కింపు కూడా వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఖచ్చితంగా ఉదయం 7.30 గంటలకు స్ట్రాంగురూములను తెరవాలని, ఈ ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయించాలని చెప్పారు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈవిఎం ఓట్ల లెక్కింపులో ఒక్కో రౌండ్ 20 నిమిషాల లోపే పూర్తి చేయాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా 8.15 గంటలకే కంట్రోల్ యూనిట్లను కౌంటింగ్ టేబుళ్లవద్దకు చేర్చాలని సూచించారు. ప్రతీ రౌండ్ పూర్తయిన వెంటనే ఫలితాలను తప్పులు లేకుండా ఎన్‌కోర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించి, సజావుగా, వేగంగా ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6.45 గంటలకల్లా లెక్కింపు కేంద్రాలవద్ద సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. లాటరీ ద్వారా ఎంపిక చేసిన 5 వివి ప్యాట్‌లను, సిద్ధంగా ఉంచిన ప్రత్యేక క్యాబిన్‌లలోకి తరలించి, ఒక్కో దానిలోని స్లిప్పులను 30 నిమిషాల్లోపే లెక్కించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక ఫారమ్-20 రిజల్ట్ షీట్, ఫారమ్-21 సి, ఫారమ్-21 ఇ, ఫారమ్-22 తదితర పత్రాలను తప్పులు లేకుండా, ఖచ్చితమైన వివరాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నపొరపాటుకు కూడా పెద్ద మూల్యం చెల్లించాల్సి వస్తుందని, ఎక్కడా ఎటువంటి పొరపాటు దొర్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాట్లన్నీ ఆదివారం సాయంత్రానికి పూర్తి చేయాలని, సిబ్బందికి 3వ తేదీన ప్రత్యక్ష శిక్షణ ఇప్పించాలని సూచించారు. కౌంటింగ్ ముగిసిన తరువాత నిబంధనల ప్రకారం ప్యాకింగ్, సీలింగ్ ప్రక్రియలను పూర్తి చేసి,

మరునాడు ఉదయం వాటిని గోదాములకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన తాజా ఆదేశాలను కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, నోడల్ అధికారులు, వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎఆర్‌ఓలు పాల్గొన్నారు

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలను ఏర్పాటు చేసారు. అదే విధంగా అరకు పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించి అరకు, పాడేరు నియోజక వర్గాలకు ప్రత్యేకంగా కౌంటింగ్ ఏర్పాట్లు చేసారు. రంప చోడవరం నియోజక వర్గానికి రంపచోడవరం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాటు చేసారు. నాలుగవ తేదీ ఉదయం ఐదు గంటలకు కౌంటింగ్ సిబ్బంది విధులకు హాజరై వారికి కేటాయించిన టేబుళ్లకు చేరుకుంటారు. ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ముందుగాపోస్టల్ బ్యాలెట్లను, ఇటిపిబి ఎస్ ఓట్లు లెక్కిస్తారు. అనంతరం ఇవి ఎంలలో ఉన్న ఓట్లను లెక్కిస్తారు. జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారులు ప్రతీ రోజు స్ట్రాంగ్ రూంలను సందర్శించి భద్రతా చర్యలు పరిశీలిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు సమీపిస్తున్న వేళ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఇప్పటికే రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో పలు దఫాలు సమావేశాలు నిర్వహించి ఓట్లు లెక్కింపుపై దిశా నిర్దేశం చేసారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ అనంతరం ఇవిఎంలు కౌంటింగ్ ప్రక్రియ చేపడతారు. ఓట్లు లెక్కింపు ప్రక్రియలో రిటర్నింగ్ అధికారుల నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేయడం జరిగింది. మూడంచెల భద్రతా చర్యలు కౌంటింగ్ ప్రశాంతంగా జరగడానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తగిన భద్రతా చర్యలు చేపట్టారు. కౌంటింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. స్ట్రాంగ్ రూముల నుండి కౌంటింగ్ కేంద్రాలకు ఇవి ఎంలు తరలింపు లో తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు స్పష్టంగా వివరించారు. అదేవిధంగా రాజకీయ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు రాకపోకలు సాగించే విధానంపై సుస్పష్టమై సూచనలు చేసారు. కౌంటింగ్ కేంద్రాలకు ఇలా అరకు అసెంబ్లీ నియోజక వర్గం, పార్లమెంటు నియోజక వర్గాలకు చెందిన అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బందిని స్థానిక ఎంపిడి ఓ కార్యాలయం జంక్షన్ నుండి వచ్చే మార్గం లో డిగ్రీ కళాశాలకు పవేశం కల్పిస్తామన్నారు. పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం అరకు పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులు, ఏజెంట్లను, కౌంటింగ్ సిబ్బందిని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి డిగ్రీ కళాశాలకు చేరుకోవడానికి అనుమతిస్తామని స్పష్టం చేసారు. కౌంటింగ్ అధికారులు, ఏజెంట్లు, మీడియాకు జారీ చేసిన పాసులను వెంట తీసుకుని రాకపోతే అనుమతించరు. కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లతో పాటు మైక్రో అబ్జర్వర్లు ఉంటారు.తొలిసారి ఓట్లు లెక్కింపు గత ఎన్నికలలో విశాఖపట్నం స్వర్ణ భారత స్టేడియంలో కౌంటింగ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలలో జరుగుతున్న మొట్టమొదటి ఓట్లు లెక్కింపు సజావుగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అధికారులు కృషి చేస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసారు. అదే విధంగా విజయవంతంగా కౌంటింగ్ పూర్తి చేయడానికి పలు దఫాలుగా అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించి కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

## మే నెలలో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే మే నెలలో పోర్టు సాధించిన రికార్డుల పట్ల పోర్టు ఛైర్ పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు ంతోషం వ్యక్తం చేశారు. ఈ రికార్డులన్నీ పోర్టు సామర్థ్యాన్ని తెలియజేస్తుందని, సముద్ర యాన రంగంలో నూతన రికార్డుల్ని సృష్టించడంలో మరింత శ్రమించాల్సిన అవసరం ఉందని కోరుకున్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

విఘాతం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని హెచ్చరించారు . ఎన్నికల సమయంలో అందరూ బాగా సహకరించారని ఇప్పుడు కూడా సహకరించాలని అవగాహన సదస్సులో ఎస్పీ మురళీకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పట్టణ మరియు రూరల్ సిఐలు కాంతి కుమార్, బి హరి, పట్టణ ఎస్ఐ సుధాకర్, రూరల్ ఎస్సై భీమరాజు, పోలీసు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగు పూర్తయి, ఫలితాలు వెల్లడైన తరువాత అల్లర్లు జరిగేందుకు అవకాశం ఉన్న 100 గ్రామాలను ముందుగా గుర్తించి, ఆయా గ్రామాల్లో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ముందుగా పికెట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా, సమస్య ఎక్కడ ఉత్పన్నమైనా, వెంటనే స్పందించేందుకు ప్రత్యేకంగా క్విక్ రియాక్షన్ టీమ్స్ ను కూడా ఏర్పాటు చేసామన్నారు. ఈ బృందాలు సిఐలు లేదా ఎస్ఐల ఆధ్వర్యంలో పని చేస్తాయని, వీటితోపాటు ఈ గ్రామాలన్నింటిని కవర్ చేస్తూ ప్రత్యేకంగా పెట్రోలింగు బృందాలను కూడా ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. కౌంటింగు కేంద్రాల్లోకి వెళ్ళే ఏజంట్లు తమ వెంట మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, స్మార్టు వాచ్లు, క్యాలిక్యులేటర్లు, భోజనాలు, వాటర్ బాటిళ్ళను అనుమతించమన్నారు. కావున, ఎవ్వరూ కూడా తమ వెంట ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ను తీసుకొని రావద్దని విజ్ఞప్తి చేసారు. ఏజంట్లు, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ముఖ్య అధికారులు, ముఖ్యమైన వ్యక్తుల వాహనాలను పార్కింగు చేసేందుకు వేరు వేరుగా పార్కింగు ఏర్పాట్లు చేసామన్నారు. ఎన్నికల కౌంటింగు ప్రక్రియ ప్రశాంతయుతంగా ముగిసేందుకు పోలీసుశాఖ చేపట్టిన భద్రత చర్యలకు ప్రజలు, నాయకులు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. కౌంటింగు కేంద్రాల వద్ద రెడ్ జోన్ లను ఏర్పాటు చేసామని, రెడ్ జోన్ పరిధిలో ఎవ్వరూ కూడా డ్రోన్లును వినియోగించడాన్ని నిషేధించామన్నారు. కౌంటింగు ప్రక్రియకు ఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టామని, ఎవ్వరైనా ఉద్దేశ్య పూర్వకంగా కౌంటింగు నిలిపేందుకు ప్రయత్నిస్తే, రిటర్నింగు అధికారి ఆదేశాలతో వారిని కౌంటింగు కేంద్రాల బయటకు పంపేయడంతోపాటు, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎం. దీపిక హెచ్చరించారు. కౌంటింగు ప్రక్రియ చేపట్టే జూన్ 4న విశాఖపట్నం - విజయనగరం, విజయనగరం - విశాఖపట్నం, గజపతినగరం -విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాల ట్రాఫిక్ మళ్ళించనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.

ట్రాఫిక్ మళ్ళింపులను ప్రజలందరూ గమనించాలని, పోలీసుశాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ ఎం. దీపిక కోరారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీమతి అస్మా ఫర్హీన్ గారు,స్పెషల్ బ్రాంచ్ సిఐ కే.కే. వి. విజయనాథ్, విజయనగరం వన్ టౌన్ సిఐ బి. వెంకటరావు పాల్గొన్నారు.

# కౌంటింగ్ సజావుగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎవ్వరికీ మొబైల్స్ గాని, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అరకు, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు, అరకు పార్లమెంటుకు సంబంధించి అరకు, పాడేరు సెగ్మెంట్ల కౌంటింగ్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గం మరియు అరకు పార్లమెంట్ సెగ్మెంట్ కు సంబంధించి రంపచోడవరం జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అరకులో 1,74588 మంది, పాడేరులో 1,58,757 మంది రంపచోడవరంలో 2,08,025 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. అరకులో 304, పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్స్, పాడేరులో 318 పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్స్ , రంపచోడవరంలో 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఓట్ల లెక్కింపుకు వరసగా 20 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగినందున అరకులో 22 రౌండ్ల లెక్కింపు ఉంటుందని, పాడేరులో 23రౌండ్లు, రంపచోడవరంలో రౌండుకు 20 రౌండ్లు లెక్కింపు ఉంటుందని వివరించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు జరుగుతుందని అరకులో 3492, పాడేరులో 2546, రంపచోదావరంలో 4123 కలిపి మొత్తం 10,161 పోస్టల్ బ్యాలెట్లతో పాటు అప్పటివరకు అందిన సర్వీసు ఓట్లను లెక్కించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 113 మంది నుంచి సర్వీస్ ఓట్లు చేరాయన్నారు.ఈ సమావేశంలో పాడేరు, అరకు రిటర్నింగ్ ఆహికారులు జేసి భావన వశిష్ట్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, వి. చైతన్య, డి.ఆర్.ఓ బి.పద్మావతి, అదనపు ఎస్పీ ధీరజ్, జిల్లా అధికారులు, రంపచోడవరం నుండి వర్చువల్ విధానంలో రిటర్నింగ్ అధికారి సబ్ కలక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, ఆయా నియోజక వర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరి కాలనీలో
## ఘనంగా హనుమాన్ జయంతి



ఆరిలోవ, జూన్ 1, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 9వ వార్డు, సింహాగిరి కాలనీలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి వారి జయంతి వేడుకలు ప్రధాన అర్చకులు మనోహర్ శాస్త్రి పర్యవేక్షణలో శనివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వ హించా రు. భక్తులు స్వామివారిని దర్శించు కుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శీరం ఈశ్వరరావు, బోను త్రినాధ్ , సుంకరి రామసూరి, నీలాపు రామ్ మోహన్ రెడ్డి, దేవరాజు మహాపాత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో ఈదురుగాలితో కూడిన భారీ వర్షం



పరవాడ, జూన్ 1, మేజర్‌న్యూస్: అర్ధరాత్రి భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో పరవాడ మండలంలో అనేకచోట్ల చెట్టు కొమ్మలు పెరుగుపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సంఘటన ఘటన శు క్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది శనివారం సాయంత్రం వరకు విద్యుత్ సిబ్బంది తెగిపడిన విద్యుత్ వైర్లను అతుకుతూ ప్రాంతాలు వారీగా విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు నిరంతరాయంగా పనిచేస్తున్నారు. అనేక చోట్ల ఈదురుగాలిలో దాటికి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల బొప్పాయి, అరటి పంటలు తీవ్రంగా ధ్వంసం అయ్యాయి. దీంతో రైతులు తమకు నష్టం వాటిల్లిందని రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అకాల వర్షంతో తమకు పంట నష్టం ఏర్పడిందని తమన ఆదుకోవాలని అంటూ అధికారులను కోరారు.

# ఆర్‌ఈసీఎస్ ఎండీ శ్యామలపై హైకోర్టు ధిక్కరణ కేసు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు-దిక్కరణ పిటిషన్ దాఖలు (సీసీఎస్ఆర్ 17374/2024) చేశామని, కళాశాల పూర్వపు ప్రిన్సిపల్ డాక్టర్ బి.ఉమా శంకర్ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసారు. ఆనాటి ఎం.డి రామ కృష్ణంరాజు, అధికారిక చైర్మన్ ఎం.శ్యామల ఇరువురు నిధుల దుర్వినియోగం, అక్రమ ఉద్యోగభర్తీ వంటి విషయాలలో సహకరించని కారణంగా, అనధికార మౌఖిక ఆదేశాలతో సగం జీతం జారీ చేస్తున్న వారిని నేను ప్రశ్నించడంతో, నాపైన ఆర్థిక ఆరోపణలు మొదలయ్యాయి అని, విద్యా చట్టం ప్రకారం, ప్రైవేటు పాలిటెక్నిక్ వ్యవహారాలపై దర్యాప్తుకు ఆదేశించే అధికారం, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే అధికారం సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వారిది కాగా, డిప్యూటీ రిజిస్ట్రార్ హోదా కలిగి సహకార శాఖకు చెందిన వీరు, వారికున్న పలుకుబడితో అదే డిప్యూటీ రిజిస్ట్రార్ హోదా గల జిల్లా సహకార అధికారి వారితో సహకార చట్టం ప్రకారం దర్యాప్తు చేయించారని, ఆర్థిక, పాలనా పరమైన అంశాలలో సంపూర్ణ అధికారం, చెక్కు పవర్ ఎం.డి ది అయినా అకడమిక్ విషయాలు పర్యవేక్షించే నన్ను బాధ్యుడిని చేస్తూ పక్షపాత నివేదిక సమర్పించేలా కుట్రలు పన్నారని, నివేదికను జనరల్ బాడీ సమావేశంలో చర్చించకుండా 19-4-2021 తేదిన నన్ను సస్పెండ్ చేశారని అన్నారు. ఆనక అంతర్గత విచారణ పేరుతో నియమాలకు వ్యతిరేకంగా, ఆరోపణలకు సాక్షులుగా పేర్కొన్న నా కిందిస్థాయి ఉద్యోగులు అయిన ఇంగ్లీష్ లెక్చరర్ బి.జగన్మోహిని, విభాగాధిపతి సరగడం గణేష్ లను ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు కాకపోయినా విచారణ అధికారి, ప్రెజెంటింగ్ అధికారులుగా నియమించారని ఆరోపించారు. ఏ ఉద్యోగి వాంగ్మూలం ఆధారంగా నాపైన ఆరోపణలు నమోదు చేశారో, ఆ ఉద్యోగి స్వయంగా, వైస్ ప్రిన్సిపాల్ కర్రి శివ బలవంతంగా వాంగ్మూలం రాయించారు అని దర్యాప్తు సమయంలో అంగీకరించినా, నాకు విచారణ సమయంలో, సంబంధిత అధికారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకాశం, న్యాయవాది సేవలు ఉపయోగించుకునే అవకాశం కూడా ఇవ్వకుండా, నా పైన ఆరోపణలు వాస్తవం అని నిర్ధారించి, అధికారం లేకపోయినా నన్ను ఉద్యోగం నుంచి తొలగిస్తూ 06-06-2022 వ తేదిన ఉత్తర్వులు జారీ చేశారని ఉన్నత న్యాయస్థానం వారి దృష్టికి తీసుకువెళ్తూ రిట్ పిటిషన్ 24335/2022 దాఖలు చేయగా, హై కోర్టు న్యాయమూర్తి నన్ను ఉద్యోగం నుంచి తొలగించే ప్రక్రియలో చట్టాల ఉల్లంఘన, రాజ్యాంగంలోని సహజ న్యాయసూత్రాల ఉల్లంఘన జరిగింది అని పేర్కొంటూ, తొలగింపు ఉత్తర్వులకు మనుగడలో వుండటానికి అర్హత లేదని వ్యాఖ్యానిస్తూ సదరు తొలగింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ 27-02-2024వ తేదిన తుదితీర్పు ఇచ్చారు అని అన్నారు. ఆ తీర్పును అమలు పరచాలని నేను ప్రస్తుత ఎం.డి ఎం.శ్యామలను 01-03-2024వ తేదిన వినతి పత్రాన్ని సమర్పించినా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వారు 2-4-2024వ తేదిన ఆదేశాలు జారీ చేసినా నేటి వరకు నన్ను విధుల్లోకి తీసుకోని కారణంగా కోర్టు ధిక్కరణ కింద పిటిషన్ దాఖలు చేశాను అని డాక్టర్ బి.ఉమా శంకర్ తెలియచేశారు. సహకార శాఖ కమిషనర్ వారి ఉత్తర్వుల ప్రకారం జూన్ 18, 2020 నాటికి ఎం.డి గా రామ కృష్ణంరాజు పదవీ కాలం ముగిసినా, సెప్టెంబర్, 2021 నుంచి ఇటు సంస్థ కానీ అటు సహకార శాఖ కానీ రామ కృష్ణంరాజుకి నెలవారి జీతాలు మంజూరు చేయకపోయినా అధికారిక చైర్మన్ ఎం.శ్యామల వారిని రిలీవు చేయలేదు. అనధికారికంగా వినియోగదారుల నుంచి సుమారు 17 కోట్ల రూపాయిలను అక్రమంగా వసూలు చేసిన కారణంగా ఎలక్ట్రిక్ రెగ్యులేటరీ కమిషన్ వారు రామ కృష్ణంరాజు పైన సుమోటోగా విచారణ చేపట్టినా ఆమె ఆయన పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అటువంటిది, ప్రభుత్వ అధికారి అయిన ఎం.శ్యామల, ఉన్నత న్యాయస్థానం వారి తీర్పును కూడా ధిక్కరించటాన్ని ఏమనుకోవాలి? అలా ధిక్కరించటం వెనుక కారణాలు తెలియచేయాలి అని డిమాండ్ చేసారు. నన్ను సస్పెండ్ చేసిన అనంతరం, ప్రస్తుత ప్రిన్సిపల్ కె.శివ, ఆఫీసు సూపరింటెండెంట్ కె.శివరామ్ ల సహకారంతో చెక్కు నెంబర్లు 049271, 049275, 049304, 049306, 049316, 049317, 049323, 049326, 049331, 049332, 049334, 049339 ద్వారా లక్షల రూపాయిల నిధులను కళాశాల నిర్వహణకు సంబంధంలేని పనుల విషయంలో అనుయాయుల పెరిన మంజూరు చేసి, కళాశాల నిధులను దుర్వినియోగం చేశారు. ఇవే కాదు, ఎం. శ్యామల 2019 నుంచి అధికారిక చైర్మన్ గా, 2023 నుంచి అధికారిక చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గా, సంస్థలో ఏ విధంగా నియమాలు ఉల్లంఘించారో, నిధులు దుర్వినియోగం చేశారో, అక్రమంగా ఉద్యోగభర్తీ, కాంట్రాక్ట్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా మార్చారో, వాటి వెనుక వున్న కారణాలు ఏంటో, వ్యక్తులు ఎవరో ఆధారాలతో సహా రానున్న రెండు మూడు రోజుల్లో పత్రికా ముఖంగా వెల్లడిస్తానని డాక్టర్ బి.ఉమా శంకర్ ఆ ప్రకటనలో తెలియచేసారు.

# మన్యం జిల్లాలో ఫిఫ్టీ ఫిఫ్టీ ఛాన్స్!

(మొదటి పేజీ తరువాయి)

మరో ఆలోచనకు తావు లేకుండా కోటమి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేయడంతో అభ్యర్థుల గెలుపుకు అదనపు బలంగా అనుకూలించినట్లు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. గత ఎన్నికల్లో పార్వతిపురం మన్యం జిల్లాలో నాలుగు సీట్లను అధికార వైసిపి కైవసం చేసుకోగా ఈసారి ఆ పరిస్థితి లేదన్నది మెజార్టీ ప్రజల విశ్లేషణ. పార్వతీపురం నియోజకవర్గంలో 78.23 శాతం, కురుపాం నియోజకవర్గంలో 78.54 శాతం, పాలకొండలో 75.26 శాతం సాలూరు నియోజకవర్గం లో 76.45 శాతం మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**పార్వతీపురం నియోజకవర్గం...**

నియోజకవర్గంలో బలిజిపేట సీతానగరం మండలంలో అధికార వైసీపీ పార్టీకి స్వల్ప మెజారిటీ రాగా పార్వతీపురం మండలం మున్సిపాలిటీ పరిధిలో టిడిపి అభ్యర్థికి అత్యధిక మెజారిటీ ఓట్లు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి వీటితోపాటు పోస్టల్ బ్యాలెట్ రూపంలో మరో అయిదారు వందలు ఓట్లు అధికంగా టిడిపికి కలిసి వచ్చే పరిస్థితి కనిపిస్తుంది. వెరసి నియోజకవర్గం లో టిడిపి అభ్యర్థి ఐదారువేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు పక్కా అంచనాతో స్పష్టం చేయడం గమనార్హం.

**కురుపాం నియోజకవర్గం..**

గత ఎన్నికల మాదిరి కృప నియోజకవర్గంలో అధికార వైసీపీకి అనుకూలించే పరిస్థితులు దాదాపుగా కనిపించడం లేదు. వైసీపీ అభ్యర్థికి కురుపాం గుమ్మలక్ష్మీపురం మండలాల్లో కేవలం నాలుగైదు వేల ఓట్ల మెజారిటీ వస్తుందని మిగిలిన కొమరాడ జిఎంవలస గరుగుబిల్లి మండలాల్లో టిడిపి అభ్యర్థికి భారీ మెజారిటీ దక్కే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని పార్టీ నేతలు తోపాటు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దరిమిలా ప్రజల్లో అధికార పార్టీపై వ్యతిరేకత ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి పై ప్రతికూలత తో పాటు టిడిపి అభ్యర్థి పై సామాజిక వర్గ స్ఫూర్తి గుమ్మలక్ష్మీపురం మండల పరిధిలో ఆమె పట్ల సొంత కుటుంబ మనిషిగా గుర్తింపు కలిసి వచ్చే అంశాలు కాగా కనీసం గా ఐదారువేల ఓట్ల మెజార్టీతో టిడిపి చరిత్ర తిరగరాస్తుందన్న అంచనాలు నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నాయి. పాలకొండ నియోజకవర్గం నువ్వా నేనా.. పాలకొండ నియోజకవర్గం లో అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత సాధారణ అయినప్పటికీ కూటమి అభ్యర్థి ఎంపికలో జరిగిన ఆలస్యం తాత్సారం వెరసి ప్రచారంలోనే వెనుకబాటుతనాన్ని చవిచూడాల్సి వచ్చింది అన్న పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి.

# సమన్వయంతో సమస్యలు తీర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామీణ నీటి సరఫరా, ఏపీఈపీడీసీఎల్, వ్యవసాయ శాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, వైద్య ఆరోగ్యశాఖల ద్వారా జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి, ఆయా శాఖల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పలువురు జడ్పిటిసి సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖల అధికారులు జవాబు ఇచ్చారు. వైయస్సార్ సుజలధార పేరుతో ప్రారంభమైన ఉద్దానం మంచినీటి పథకం పూర్తిస్థాయిలో పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏ చిన్న పొరపాటుకు తావివ్వరాదని పిరియా విజయ స్పష్టం చేశారు. లీకేజీలు, మెయింటినెన్స్, పెండింగ్ పనులను త్వరితగతను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో వోల్టేజ్ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల కాలంలో 1459 పనులు చేపట్టామని, కొత్తగా ఏడు సబ్ స్టేషన్ లను నిర్మించామని పేర్కొన్నారు. పలువురు సభ్యులు లేవనెత్తిన సబ్ స్టేషన్ల స్థలాల ఆక్రమణలపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖాధికారి కే శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కు గాను 1.70 లక్షల హెక్టార్లలో పంటలు పండించేందుకు ప్రణాళికలు రూపొందించామని, దాదాపు 36 వేల క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈనెల 6 నుంచి రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. స్వర్ణ 1318 రకం, 1224 రకం దాన్యం విత్తనాలను ఈసారి అధికంగా పంపిణీ చేస్తామని అందుకు తగ్గ స్టాక్ పాయింట్లను సిద్ధం చేశామని పేర్కొన్నారు. జిల్లాలోని 1.55 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని కల్పించ డమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖపై చర్చలో భాగంగా జిల్లా వైద్య శాఖాధికారి బి మీనాక్షి మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సైతం జిల్లాలో మందులు అందుబాటులో ఉన్నాయని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానం ద్వారా అవసరమైన వారికి అన్ని రకాల మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామని తెలిపారు.

సమావేశంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్లు సిరిపురపు జగన్, పాలిన శ్రావణి, జడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్, బీసీ కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ, సెట్ శ్రీ సీఈఓ ప్రసాదరావు, తూర్పు కాపు, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అందవరపు సూరిబాబు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ప్రభుత్వ చెరువును
# చదును చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- చెరువులో ఉన్నటువంటి చెట్లను తొలగించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**
**- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్**



బొబ్బిలి, జూన్ 1, మేజర్‌న్యూస్: పట్టణంలో గల ఫ్లై ఓవర్ పక్కన మిలటరీ కాలనీ ఆనుకుని ఉన్న ప్రభుత్వ చెరువును ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండాఆ చదును చేసి. చెరువులో ఉన్నటువంటి చెట్లను తొలగించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ముందుగాబొబ్బిలి రెవిన్యూ యంత్రంగానికి ధన్యవాదాలు. వెంటనే స్పందించి జెసిబి ని సీజ్ చేసినందుకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కి వీఆర్వో శ్రీనివాసరావు, లలిత కు సిపిఐ పార్టీ తరపున అభినందనలు, అదే చెరువు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమణ చేయగా సిపిఐ పార్టీ పత్రిక ప్రకటన ద్వారా ఆ ఆక్రమణను ప్రజానీకానికి తెలియజేయగా రెవెన్యూ శాఖఅధికారుల చొరవతో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం చదును చేస్తున్న చెరువులో ఉన్నటువంటి చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా నరికి వేసి తొలగించినవ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



విజయనగరం కలెక్టరేట్, జూన్ 1, మేజర్‌న్యూస్: శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆలయ గౌరవ అధ్యక్షులు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆకాంక్షించారు.హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్.సి.ఎస్ రోడ్డులో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దంపతులు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కోలగట్ల దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా లక్ష తమలపాకులతో అర్చన చేసిన శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారిని కోల కట్ల దంపతులు దర్శించుకుని అనంతరం గర్భాలయంలోని పంచముఖ ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కోలగట్ల దంపతుల కుటుంబ సభ్యుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోలగట్ల దంపతులకు ఆలయ వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆలయ నిత్య అన్నదాన ట్రస్టుకు పదివేల రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కోలగట్ల దంపతులను ఉచిత రీతిన సత్కరించారు. అనంతరం ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు కామరాజు మీడియాతో మాట్లాడుతూ. హనుమాన్ జయంతి ప్రవచనం పురస్కరించుకొని ఈరోజు తెల్లవారుజాము నుండి స్వామివారికి సుప్రభాత సేవ, 108 కళశాలతో పంచామృత అభిషేకాలు, లక్ష తమలపాకుల అర్చన, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈరోజు స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల కోసం ఉదయం 10 గంటల నుండి సుమారు 7000 మందికి స్వామి వారి అన్నప్రసాద్ వితరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి స్పందించి ప్రముఖ వ్యాపారవేత్త అడారి నగేష్ లక్ష పదకొండు వేల నూట పదహారు రూపాయలు సమర్పించినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు ఉండాలని కోరారు. అదేవిధంగా ఈరోజు సాయంత్రం విద్యార్థిని, విద్యార్థులు మంచి విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ముఖ్య ఉద్దేశంతో విద్యార్థులు విద్యార్థులచే శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి సామూహిక సింధూరార్చన కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన చెప్పారు. కలియుగ బ్రహ్మైన శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న తలచిన ఊహించుకున్న వారికి సర్వ సౌఖ్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదిస్తాయని కామరాజు అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయంలో
# వేసవి శిక్షణా తరగతులు



**బాడంగి, జూన్ 1, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో విద్యార్థుల విజ్ఞానం కోసం వేసవి శిక్షణా తరగతులు గత నెల 15వ తేదీ నుండీ దిగ్విజయంగా కొనసాగుతున్నాయి వీటిని ఈనెల 7వ తేదీ వరకూ నిర్వహిం చడం జరుగుతుంది అని గ్రంథాలయ అధికారి ఆర్ దుర్గాప్రసాద్ తెలిపారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనిలో భాగంగా ఈ రోజు పిండ్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రవి బాబు విద్యార్థినీ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు భోదించడంతో పాటు విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించడం జరిగిందని ఆయన అన్నారు తాను విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పించడంతో పాటు చదరంగం, కథలు చదివించడం, ఆటలు ఆడిం చడం జరిగిందని వీటితో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే అన్ని రకాల పుస్త కాలతో పాటు 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్స్ అం దుబాటులో ఉన్నవి కావున అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# యోగాతో నే సంపూర్ణ ఆరోగ్య సాధ్యం



**తెర్లాం, జూన్ 1, మేజర్‌న్యూస్:** ప్రతీ రోజు బాల్యం నుంచే యోగా ద్వారా ఆసనాలు వేసే ప్రక్రియ ప్రారంభిస్తే సంపూర్ణ ఆరోగ్య వంతు లవుతారని జెడ్ పి హై స్కూల్ ఉపాధ్యాయులు కె.విసు సూచించారు. శనివారం స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం లో పిల్లలకు యోగా విద్య ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మాసనం సూర్య నమస్కారం వంటి పలు ఆసనాలు నేర్పించారు. అలాగే గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి పిల్లలకు పుస్తక పఠనం చేయాలని అప్పుడే జ్ఞానం పెరుగు తుందని అన్నారు. అలాగే పిట్ట కథలు నీతి కథల పలు రకాల పుస్తకాలు చదివించారు. కార్య క్రమంలో వారితో పాటు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంతో బట్టల షాపు దగ్ధం



**సాలూరు, జూన్ 1, మేజర్‌న్యూస్:** సాలూరు పెద్ద మార్కెట్ పరిధిలో అగ్ని ప్రమాదం జరిగి బట్టల షాపు దగ్ధం అయ్యింది రాబర్ట్ అలివేలు బట్టల షాపులో శనివారం మధ్యాహ్నం విద్యుత్ వైరు షార్ట్ అయ్యి విద్యుత్ ప్రమాదం సంభవించిందని సాపు యజమాని అలివేలు తెలిపారు సుమారు ఐదు లక్షల రూపాయలు విలువగల బట్టలు ఫర్నిచర్ దగ్ధమయింది ప్రాణ నష్టము జరగలేదని పోలీసులు తెలిపారు షాపు యజమాని చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉన్నారు.

# కంచిలిలో అడ్డుగోలు కరెంట్ కోతలు.!
## వసూళ్ల మీద వున్న శ్రద్ధ సమస్యల మీద లేదు



**కంచిలి, జూన్ 1, మేజర్‌న్యూస్:** కంచిలి మండల కేంద్రం గా వున్న విద్యుత్ శాఖధికారికి వసూళ్ల మీద వున్న శ్రద్ధ సమస్యలు పరిస్కారం విషయం లో లేదని పలువురు అంటున్నారు. గత రెండు రోజులు గా విద్యుత్ సరఫరా పూర్తిగా లేదనే చెప్పాలి. చుట్టూ వున్న మండలాలలో ఇలాంటి పరిస్థితి లేదు.అలా అని ఈ మండలం లో ప్రకృతి వైపరీత్యాలు ఏమి లేవు. గంట లో పరిష్కారం అయ్యే సమస్యకు పది గంటల సమయం తీసుకుంటారు వీరి అశ్రద్ధ తో మండలం లో వున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అయితే ఈ అధికారి కి ఇచ్ఛాపురం వైసిపి నాయకుని బంధువు విశాఖపట్నం సి.ఎం.డి గా చేసిన అధికారి ఆశీస్సులు ఉన్నాయని అందుకే ఇతను అక్రమాలు ఎన్ని వున్నా ఉత్తమ అధికారి గుర్తింపు పొందుతున్నారని పలువురు అంటున్నారు.

# జీతాల బకాయిలు, ఏరియర్స్ తక్షణమే చెల్లించాలి
## వి. తులసీరామ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**విజయనగరం టౌన్, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ విజయనగరం జోనల్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు తక్షణమే జీతాలు చెల్లించాలని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. తులసీరామ్ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం యూనియన్ గౌరవ అధ్యక్షులు ఏ.జగన్ మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పేరుకు ప్రభుత్వ సంస్థ అయినా ఈనెల సకాలంలో జీతాలు చెల్లించడం లేదని, ఏప్రిల్ నెల వేతనం నేటికీ చెల్లించకపోతే కార్మికలు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. సర్క్యులర్ ప్రకారం స్కిల్, సెమిస్కిల్, అన్ స్కిల్డ్ జీతాలు 6 నెలలకి ఒకసారి పెరిగే %ణూ% కలిపి చెల్లించాలని, రాష్ట్రంలో ఒక్క చోటైనా ఆ విధంగా చెల్లించడం లేదని, అటువంటి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవలసిన వర్క్ మేనేజర్లు, డిపీటీవోలు, డిఎం లు సకాలంలో జీతాలు చెల్లించమని అడుగుతున్న కార్మికులపై ఎదురుదాడికి దిగుతున్నారని, ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని ధ్వజమెత్తారు. విజయనగరం జోనల్ వర్క్ షాప్ వర్క్ మేనేజర్ తక్షణమే కలుగజేసుకుని ఇక్కడ కార్మికులకు ఏప్రిల్ మే నెల వేతనాలు తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టర్ కాలపరిమితి ముగిసిందని అనేశ్వర సంస్థ నుంచి కార్మికులకు రావలసిన బకాయిలన్నీ ఇప్పించాలన్నారు. ప్రతి ఆరు నెలలకు పెరిగే %ణూ% సర్క్యులర్ ను నోటీసు బోర్డులో పెట్టాలని, హాలిడేస్ కార్మిక శాఖ ప్రకటించిన సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్నికలు లెక్కింపుకు ముందు తరువాత అల్లర్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు
## బూరుపేటలో డి.ఎస్.పి శ్రీనివాస్ వెల్లడి



**తెర్లాం, జూన్ 1, మేజర్‌న్యూస్:** మరో మూడు రోజుల లో సార్వత్రిక ఎన్నికల లెక్కింపు జరుగు తుందనీ అందుకు ఎవరైనా అల్లర్లు సృష్టించినా ప్రే రిపించి నా క్రిమినల్ కేసులు తప్పవని బొబ్బిలి డి.ఎస్.పి. శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం బూ రీ పేట గ్రామానికి వెళ్లి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్టి లో ఉంచుకొని పార్టీలకు తలొగ్గి విధ్వంసాలకు పాల్పడకుండా శాంతి భద్రతల కు విఘాతం కలుగకుండా శాంతిని కోరుకోవాలి అని ఆయన పిలుపు నిచ్చారు. అలాగే బెట్టింగులు వేసి గెలుపు ఓటములు కోసం తాపత్రిపడి కొట్లాటకు దిగ కుండా సామరస్యంగా మెలగాలని సూచించారు. ప్రజలు ఎప్పుడూ శాంతిని కోరుకోవాలి అని అప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయి అని ఆంకాంకిషించారు. అందుకు ప్రతీ ఒక్కరూ స్నేహ సంబంధాలు కలిగి సోదర భావం తో కలసి మెలసి ఉండాలని కోరారు. కార్య క్రమంలో ఆయనతో పాటు ఎస్. ఐ.అర్. రమేష్. పోలీస్ సిబ్బరితోపాటు పాటు ప్రజలు పాల్గొన్నారు.

# హై స్కూల్ ప్లేస్‌లో ప్రారంభమైన ఇంటర్మీడియట్ తరగతులు



**రామభద్రపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** స్థానిక రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ ప్లస్ గా అప్గ్రేడ్ చెందిన విషయం మీకు తెలిసిందే. ప్రభుత్వ ఆదేశాలననుసరించి ఇంటర్మీడియట్ తరగతులను లాంఛనంగా ఈరోజు ప్రారంభించామని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కె.మోహన్ రావు తెలిపారు. ఈ సద అవకాశాన్ని స్థానిక గ్రామాల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు వినియోగించుకోవచ్చని వారన్నారు. ఎంపీసీ సీఈసీ సెక్షన్లను ప్రారంభిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు కె కామేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి రామభద్రపురం మండల విద్యాశాఖ అధికారి 1 2ఏ తిరుమల ప్రసాద్, పెంటయ్యలు కూడా వెంట ఉన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులను ఉపాధ్యా యులంతా డ్రైవ్ చేసి విద్యార్థులను సమకూర్చినట్టు పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి ఎం. మురళీధర్ రావు, మరియు భౌతిక శాస్త్ర ఉపాధ్యా యులు శ్రీ సాయి మాస్టర్లు మరియు ఇతర ఉపాధ్యాయులు జిల్లా ఉప విద్యాశాఖ అధికారికి వివరించారు. సోమవారం నుండి ఉపాధ్యాయులు మరలా రెండోసారి డ్రైవ్ ప్రారంభిస్తారనివారన్నారు.

# నా రాజకీయ స్ఫూర్తికి భీమిలి ప్రజలే ఆదర్శం..!
## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** నా జీవితానికి రాజకీయాలు అర్థం చెబితే, నాకు ప్రజాసేవలో అంకితభావం కల్పించింది భీమిలి ప్రజలేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. గంటా నూకరాజు 54వ జన్మదినం సందర్భంగా భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో 3వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం సీనియర్ నాయకులు చురకల రమణ, మారోజు సత్యవరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా గంటా నూకరాజుతో కేక్ కట్ చేయించి, శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా గంటా నూకరాజు మాట్లాడుతూ నాకు రాజకీయ స్ఫూర్తిని కల్పించింది భీమిలి ప్రజలేనని అన్నారు.

ఈ ఊరిలో పుట్టడం, మీమధ్య బ్రతికే అవకాశం కల్పించినందుకు దేవుని కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాకు మరొక జన్మ అంటూ ఉంటే మీమధ్యే పుట్టి మీతోనే బ్రతికే అవకాశం ఇవ్వాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నాను. నేను భీమిలి మున్సిపల్ కౌన్సిలర్ గా రాజకీయ ఆరంగేట్రం చేశానని నేడు ఎంతో ప్రఖ్యాతిగానించిన తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం వచ్చిందని అన్నారు.

అనునిత్యం నేను నిస్వార్థంగా మీమధ్యే ఉంటానని, మీతోనే నా ప్రయాణమని, మీరులేని జీవితం నేను ఊహించుకోలేనని నాయకులు, కార్యకర్తలనుద్దేశించి భావోద్వేగంతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, 1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, మాజీ సర్పంచ్ కారి అప్పారావు, నాయకులు మారోజు సంజీవకుమార్, సంకురుభుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, జలగడుగుల మురళి, గండిబోయిన పోలిరాజు, పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, కంచెర్ల కామేష్, భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులు తుపాకుల సంతోష్ రాజ్, సభ్యులు రవి, దౌలపల్లి హరీష్, కోరాడ అతిధి, వాసుపల్లి వంశీ, పిళ్ళా తాతారావు, ఆవాల సూరిబాబు, సత్తరపు శివ తదితరులు పాల్గొన్నారు.

# డిమ్స్ కంప్యూటర్స్ 31వ వార్షికోత్సవం




**విజయనగరం టౌన్, జూన్ 1, మేజర్‌న్యూస్:** డిమ్స్ కంప్యూటర్స్ లో శిక్షణ పూర్తి చేసుకున్న 35 మంది విద్యార్థులకు సంస్థ కార్యాలయంలో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. శనివారం డిమ్స్ కంప్యూటర్స్ 31వార్షికోత్సవంలో భాగంగా విలేకరుల సమావేశంలో అధినేత కె.ఎస్.బి.కె.రాజు మాట్లాడుతూ నేడు విద్యార్థులకు అవసరమైన సి .లాంగ్వేజ్, పైతాన్ లాంగ్వేజ్, జావా, సి ప్లస్ ప్లస్, ఒరాకిల్, డిజిటల్ మార్కెటింగ్ మొదలగు కోర్సులలో అత్యుత్తమ శిక్షణ అందిస్తూ, ఐఎస్ఓ గుర్తింపు కలిగిన సర్టిఫికెట్ ఇస్తున్నట్లు సంస్థ అధినేత రాజు తెలిపారు. గత 31 సంవత్సరంలుగా సుమారు 40 వేలమంది విద్యార్థులు శిక్షణ పొందినట్లు చెబుతూ, ప్రస్తుతం వారు దేశవిదేశాల్లో అనేకరంగాల్లో స్థిరపడినట్లు తెలియజేసారు. రాబోయే కాలంలో ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఫర్ ఓవర్సీస్... ఇతర దేశాల్లో చదువుకోడానికి కావలసిన ఇన్ఫర్మేషన్ గైడెన్స్ త్వరలో డిమ్స్ కంప్యూటర్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ భాగ్యలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సత్య సాయి బాబా ఆశీస్సులు అందరికీ మెండుగా ఉండాలి
## హనుమాన్ జయంతి సందర్భంగా పూజలు



**కే కోటపాడు, జూన్ 1, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆసీ స్సు ల తో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా అనకాపల్లి జిల్లా కె. కోట పాడు మండలం కూండ్రపు వాని పాలెం బాల వికాస్ కేంద్రం సత్యసాయి మందిరంలోపిల్లల చే హనుమాన్ చాలీసా,ఓం శ్రీ సాయిరాం ,,అష్టోత్తర పూజ లు జరిగినవి . జిల్లా అధ్యక్షులు క శి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సంస్థల లో అతి ముఖ్య మైన బాల వికాస్ ని ,జిల్లా లో ఉన్న అన్ని సమితి, భజన మండలి, భజన కేంద్రం దత్తత గ్రామ సేవా గ్రామాలలో తప్పని సరిగా జరిగేటట్లు చూడాలని అన్నారు.బాల వికాస్ కేంద్రాలలోపిల్లలకు జీవితానికి అవసరమైన క్రమ శిక్షణ,తల్లితండ్రులు పట్లభక్తి గురువులను,పూజించడం,సమాజాన్ని గౌరవించడం ,ఇతిహాస పురాణాలు నీతి కథలు ,ఆధ్యాత్మిక ఆటలు ఇలాంటివి అన్ని బోధిస్తూ పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి తద్వారా మంచి బావి భారత పౌరు లు గా తీర్చిదిద్ద బడతారు అని అన్నారు. అక్టోబర్ 23,24,25,తేదీలలో జరిగే అనకాపల్లి జిల్లా పర్తి యాత్రలో పిల్లలతో పాటు తల్లి తండ్రులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని అన్నారు జిల్లా విద్యా విభాగ సమన్వయ కర్త. శంకర్ పిల్లలకు మోడల్ క్లాస్ చెప్పారు. ఈ కార్యక్రమం లో కన్వీనర్ కన్నూరు చెల్లి బాబు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**వంగర, జూన్ 1, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో అంగరంగ వైభవంగా హను మాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. మండలంలో ప్రతీ గ్రామంలో జయంతి ఉత్సవాలు ఘనంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఆరతులు, అభిషేకాలు నిర్వహించారు. ఎక్కడ చూసినా హనుమంతుని కథలు, గీతాలతో దివ్య వాతావరణం నెలకొంది. పూజలు, ఉత్సవాల అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచటం, గ్రామాల్లో అన్న సమారా ధన కార్యక్రమాలను జరిపారు. మన పండుగల్లో హనుమాన్ జయంతి ముఖ్యమైంది. ఆంజనేయస్వామి ధైర్యానికి ప్రతీక.శక్తిసామర్థ్యాలకు ప్రతిరూపం. సముద్రం దాటి లంక చేరాడు. ఆకాశమార్గంలో పయనించి సీతమ్మవారి జాడ కనిపెట్టాడు. సంజీవనీ పర్వతాన్నే పెకిలించి తీసుకొచ్చిన వీర హనుమాన్ శక్తియుక్తులను కీర్తించడం సాధ్యమా?! బుద్ధిలో శ్రేష్ఠుడు,రాక్షస సంహారకుడు,మహాబలవంతుడు,మహా దీర మంతుడు శ్రీరామ భక్తాసురుడు,అంజనీ సుతుడు, భక్తుల పాలిట కల్పవృక్షం,వాయు పుత్రుడు గా అభివర్ణిస్తున్నారు. హనుమజ్జయంతి సందర్భంగా పంచముఖ హనుమాన్, పాదరస హనుమాన్ తదితర విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసారు. హనుమంతుడు అంతులేని పరాక్రమశాలి అయ్యుండీ రాముడి సేవలో గడపడానికే ప్రాధాన్యత ఇచ్చాడు. ఆంజనేయునికి శ్రీరాముడంటే ఎంత భక్తిప్రపత్తులు అంటే, తన మనసునే మందిరంగా చేసి ఆరాధించాడు. హనుమంతుడు గుండె చీల్చి చూపగా సీతారాములే దర్శనం ఇచ్చారు. శ్రీరాముని, సీతమ్మతల్లి కంటే మిన్నగా ప్రేమించాడు, హనుమంతుడుఒ కసారి హనుమాన్ సీతాదేవి నుదుట సిందూరం పెట్టుకోవడం చూసి,"నుదుట సిందూరం ఎందుకు పెట్టుకున్నావమ్మా" అని అడుగుతాడు. సీతమ్మ తల్లి నవ్వుతూ "శ్రీరాముడు దీర్ఘాయుష్మడిగా ఉండాలని" అంటుంది. అంతే, హనుమంతుడు క్షణం ఆలోచించకుండా తన ఒళ్ళంతా సిందూరం పూసుకుంటా డుని అంటున్నా రు.అదీ హనుమంతునికి రాముడి మీద గల నిరుపమానమైన భక్తి. హనుమంతుని భక్తికి ఇలాంటి తార్కాణాలు ఎన్నో! ఒక సందర్భంలో సీతమ్మ హనుమంతునికి రత్నాభరణాన్ని బహూకరించింది. హనుమంతుడు ఒక్కో పూసనూ కొరికి చూసి, విసిరేయసాగాడు. అదేమిటని అడగ్గా, "రామయ్య తండ్రి కనిపిస్తాడేమోనని ఆశగా చూశాను. నా స్వామి లేని రత్నాలు, స్వర్ణాలతో నాకేం పని?" అన్నాడు. హనుమంతుని నిరుపమానమైన భక్తికి ఇంతకంటే కొలమానం ఇంకేం కావాలి? రావణాసురుడు సీతమ్మను అపహరించుకుపోగా, ఆ తల్లిని అన్వేషించడానికి బయల్దేరాడు హనుమంతుడు,అహర్నిలూ ప్రయత్నించి, సీతమ్మ జాడ తెలుసుకున్నాడు. అశోకవనంలో శోకమూర్తిలా కూర్చుని, దిగులుతో సముద్రంలో కుంగిపోతూ, ఆత్మత్యాగం చేయాలనుకుంటున్న సీతమ్మకు శ్రీరాముని అంగుళీయకం చూపి, ధైర్యంగా ఉండమని స్థైర్య వచనాలు పలికాడుగా అభివర్ణించారు.లంకాదహనం చేసి తన వంతు సహకారం అందించాడు. వాయుపుత్రుడైన హనుమంతుడు గాల్లో పయనించగలడు. పర్వతాన్ని ఎత్తి, చేత్తో పట్టుకోగలడు. భూత ప్రేత పిశాచాల్లాంటి క్షుద్రశక్తులను తరిమికొట్టగలడు. శ్రీరాముని నమ్మినబంటు అయిన హనుమంతుడు బలానికి, ధైర్యానికి ప్రతిరూపం. హనుమంతుని ఆరాధించడంవల్ల ధైర్యం,స్థైర్యం కలుగుతాయి. భయాలూ భ్రమలూ పోతాయి. చింతలు, చిరాకులు తీరతాయి. చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరి, కీర్తిప్రతిష్టలు వస్తాయి. నిత్యం హనుమంతుని నామస్మరణ చేసేవారికి ఎలాంటి ఆందోళనా దరిచేరదు. సదా ఆనందంగా ఉంటారు. ఇక హనుమజ్జయంతి విశేష దినాన మరింత భక్తిశ్రద్ధలతో హనుమంతుని అర్చిస్తారు. మండలంలో ఓనె మగ్గూరు, వంగర,ఎం.సీతారాంపురం,మద్దు వలస,రాజులగు మ్మడ,తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతినిఘనంగా నిర్వహించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**పూసపాటిరేగ, జూన్ 1, మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంత్ ఉత్సవాల సంద ర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో వీరాంజనేయులు కి భక్తిశ్రద్ధలతో భక్తులు శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. కుమిలిలోని ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న వీరాంజనేయు లుకి ప్రధాన అర్చకులు కొమ్మాపల్లి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల ను నిర్వహించారు. అభయ ఆంజనేయుని తమలపా కులతో ఓం శ్రీ రామ్ అంటూ కుంకుమ పూజలను నిర్వహించారు. పంచామృ తాలతో కూడిన అభిషేకాలను కూడా నిర్వహించారు. వివిధ రకాల వంటకాలతో హనుమాన్ కి నైవేద్యంగా నివేదించారు. పూసపాటిరేగలో పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆకు పూజతో పాటు కుంకుమ పూజలను నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిం చారు. చౌడమ్మ అగ్రహారంలో ఉన్న ఆంజనేయ స్వామికి పంచామృతాలతో కూడిన అభిషేకాలతో పాటు తమలపాకులతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. గోవిందపురం లో ఉన్న హనుమానునికి తమలపాకుల పూజతో పాటు కుంకుమ పూజలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వెంపడంలో ఉన్న అభయ ఆంజనేయునికి ప్రత్యేక కుంకుమ పూజలతో పాటు పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి



**రామభద్రపురం, జూన్ 1, మేజర్ న్యూస్:** మండలంలో హనుమాన్ జయంతి శనివారం ఉదయం నుండి ఘనంగా నిర్వహించారు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆలయ పురోహితులు రామ్ జోగారావు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు మండలంలో తారాపురం ఆంజనేయస్వామి అద్దాల వెంకటరమణ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు పాతరేగ గ్రామంలో అభయాం జనేయ స్వామి వారికి ఆలయ ధర్మకర్త పెద్దింటితవిటినాయుడు పూజలు నిర్వహిం చి భక్తులకు పులిహార ప్రసాదం అందించారు ఆరిక తోట భూసయవలస రామభ ద్రపురం నాయుడు వలస కొట్టెక్కి జన్నివలస గ్రామాల్లో ఆంజనేయ స్వామి వారికి అభిషేకలు నిర్వహించారు సాయంత్రం ప్రతి గ్రామములో భజన కార్యక్రమం నిర్వహించారు.

# హనుమజ్జయంతి సందర్భంగా 'సారె' సమర్పణ



**విజయనగరం టౌన్, జూన్ 1, మేజర్‌న్యూస్:** హనుమజ్జయంతి పురస్కరిం చుకుని శనివారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం కు వాసవీ ఫౌండేషన్ 45 రకాల స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు మండవిల్లి వెంకరాజు మాట్లాడుతూ ఆంజనేయునికి 9 అంకె చాలా ఇష్టం కాబట్టి స్వీట్లు ఆవిదంగా ఏర్పాటు చేసి అందజేసినట్లు చెప్పారు. రంగుల కాగితాలతో ఆకర్షణీయంగా అలంకరించిన పల్లెల్లో స్వీట్స్ పెట్టి ప్రధాన ద్వారం వద్ద ఉంచారు. ఇవి భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనేకమంది భక్తులు 'జైశ్రీరామ్'అంటూ శరణ ఘోషతో సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏడుకొండలు, నేతి నరసింహారావు, విశ్వేశ్వరరావు, పెంటపాటి ముత్యాలు, వంకాయల దాలయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# మంచి జీవనశైలి.. ఆరోగ్యానికి మేలు..
## జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి




**విజయనగరం కలెక్టరేట్, జూన్ 1, మేజర్‌న్యూస్:** మంచి జీవనశైలి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులలో భాగంగా శనివారం కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులతో శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటిస్తే చాలా వరకు రోగాలకు దూరంగా ఉండవచ్చని, మనం తినే ఆహారం,మన అలవాట్లపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ జరిగిన.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ సలహాదారులు డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజి, రాష్ట్ర కార్యదర్శి గోపాల్ నాయక్, జాతీయ విద్యా విభాగం కన్నా డాక్టర్ ఏవి రాజశేఖర్, రాష్ట్ర నాయకులు గంద్రేటి అప్పలనాయుడు, జిల్లా కార్యదర్శి శాంతకుమారి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అన్నారు గంద్రేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విరామ
# బైబిల్ పాఠశాల తరగతులు



**నర్సీపట్నం అర్బన్, జూన్ 1, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం గుర్రాల రోడ్డులో ఉన్న ఆవరణలో. రంజిత్ ఊపిరి మినిస్ట్రీ డాక్టర్ రంజిత్ ఓపిర్ ప్రోత్సాహంతో పాస్టర్ ఎలీషా సంఘ సభ్యులు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా వేసవి విరామ బైబిల్ పాఠశాల తరగతులను ఘనంగా నిర్వహించారు పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి పాస్టర్ జి సైమాన్ విశాఖపట్నం టీమ్ తరగతులు నిర్వహించారు. ముగింపు సందర్భంగా . విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అందరూ ఆనందంగా సంతోషంగా ఉండాలని బాగా చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. వందలాది మది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా వారికి చక్కని పాటలు బైబిల్ కథలు బైబిల్ తరగతులు చిల్డ్రన్ మూవీస్ యాక్షన్ సాంగ్స్. నీతి కథలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జి సైమాన్. అండ్ టీం అద్భుతంగా పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల తరగతులను నిర్వహించారని తెలిపారు . ఈరోజుతో వేసవి విరామ బైబిల్ పాఠశాల తరగతులు ముగించామని సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ ఎన్ పురంలో ఘనంగా హనుమాన్ జయంతి



**రావికమతం, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో పెట్టమంద పంచాయతీ శివారు ఎల్ ఎన్ పురంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గోకివాడ రమణ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్ఎన్ పురం తో పాటు సమీప గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. విరిగి అవసరమైన సౌకర్యాలను సర్పంచ్ రమణ కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమో విద్యార్థుల ఉద్యోగ విజయోత్సవ సంబరాలు



**మద్రిపాలెం, జూన్ 1, మేజర్‌న్యూస్:** విశాఖ ఇనిస్టూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమో విద్యార్థుల ఉద్యోగ విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్లమో ప్రిన్సిపల్ పి.ప్రసాద్ మాట్లాడుతూ డిగ్రీలు చేతికి అందించుకోవడమే లక్ష్యం కాకుండా మేధస్సును ఎలా పెంచుకోవాలో ఆ చదువును ఎంతలా జీర్ణించుకున్నామా అనేదే ముఖ్యం అన్న సంగతి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగాలు దక్కించుకున్న విద్యార్థులను కళాశాల బీ.టెక్ ప్రిన్సిపల్ ప్రదీప్ వర్మ, చైర్మన్ జి. సత్యనారాయణ, ట్రైనింగ్, ప్లేస్మెంట్ అధికారి డా,, తులసి నాయుడు చేతుల మీదుగా జాబ్ ఆఫర్స్ లెటర్లు అందించడం జరిగింది. అనంతరం టెక్నికల్ ఉద్యోగాల అవశ్యకత మరియు ఉన్నత విద్య భవిష్యత్తు ప్రణాళికలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**పాయకరావుపేట, జూన్ 1, మేజర్‌న్యూస్:** హనుమజన్మోత్సవం సందర్భంగా చోడవరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాయకరావుపేట శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న మరియు లింగాల తోట కాలనీ వద్ద తాండవ నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వార్ల ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే అక్కడకు వచ్చిన భగవద్బంధువులు భక్తులకు శ్రీ హనుమద్వజాలు (జెండాలు)పంచి హనుమజన్మోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వికాస తరంగిణి సభ్యులు చిక్కాల శ్రీనివాస్,ధనిశెట్టి తులసి, అంబటి చిన్ని, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



**అక్కయ్యపాలెం, జూన్ 1, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వార్డు మాధవదార శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయం వద్ద వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ సనపల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసమారాదన కార్యక్రమంలో 26వార్డు అక్కయ్యపాలెం జగ్గారావు బ్రిడ్జ్ ఇండియన్ జిమ్ వద్ద కొణతాల రేవాతిరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసమారాదన కార్యక్రమం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని భక్తులకు అన్న సమారాదన చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,సీనియర్ నాయకులు,ఆలయ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏజెంట్లు క్రియాశీలంగా వ్యవహరించాలి

### మాజీ ఎమ్మెల్యే బగ్గు



**నరసన్నపేట, జూన్ 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు , 4వ తేదీన నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు కు కౌంటింగ్ ఏజెంట్స్ తీసుకోవలసిన జాగ్రత్తలు పై పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గంకు కౌంటింగ్ ఏజెంట్స్ కు శిక్షణ తరగతులు నిర్వహించి, ఏజెంట్లు క్రియాశీలంగా వ్యవహరించాలని, ప్రతి ఓటు లెక్క వేసే సమయంలో జాగృతితో వ్యవహరించి ఓట్లు లెక్కింపు ప్రక్రియలో పాల్గొనాలని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నికల నియమావళి మేరకు నియమ నిబంధనలను అనుసరించి లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి , జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పీఎంజే బాబు ,పార్లమెంట్ పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రోనాంకి కృష్ణం నాయుడువిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ మాజీ సభ్యులు

## సబ్బం హరి జయంతి సందర్బంగా అన్నదానం

**తగరపువలస, జూన్ 1, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు సబ్బం హరి 72వ జయంతి సందర్భంగా భీమిలి నియోజకవర్గ సబ్బం హరి యువసేన అధ్యక్షులు కాళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తగరపువలస శ్రీ వెంకటేశ్వరస్వామి సమేత కనకదుర్గ దేవాలయంల ప్రాంగణం లో 500మంది పేద ప్రజలకు మధ్యాహ్నం అన్నసమారాధన ప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ భీమిలి మున్సిపల్ కాన్సిల్ ఫ్లోర్ లీడర్ పిట్ట వెంకటరావు, జీవిఎంసీ 1వ వార్డు తెలుగుయువత నాయకుడు జీరు ప్రతాపరెడ్డి, 2వ వార్డు బిజెపి కార్యదర్శి ఉప్పల సాయి, మానవహక్కుల ఫోరమ్ సభ్యులు కంచర్ల శ్రీరామచంద్రమూర్తి, కే.జి. యన్. చార్టిబుల్ ట్రస్టీ కాళ్ల పురుషోత్తం, వైస్సార్ పార్టీ మహిళా నాయకులు కె. విజయ, కె. ఉమ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వి. రమేష్, చిల్ల వెంకటరమణ, ఆలయ ట్రస్టీ కుసుమహరనాధ,



సభ్యులు ప్రభు, త్రినాద్, ఆనంద్, సాయి దయాళ్, కె. వేంకటగిరి తదితరులు పాల్గొని సబ్బం హరి సేవలను కొనియాడి, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## పద్మనాభం మండలంలో వైభవంగా హనుమాన్ జయంతి మహోత్సవాలు



- భక్తులతో కిటకిట లాడిన హనుమాన్ ఆలయాలు
- హిందూ ధర్మం పెంపొందించడానికి బైక్ ర్యాలీ

**పద్మనాభం, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో వివిద గ్రామాలలో ప్రజలు హనుమాన్ జయంతి మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండి భక్తులు బారులు తీరారు. జై శ్రీరామ, జై హనుమాన్ నామంతో గ్రామాలు మారుమ్రోగాయి. శుక్రవారం అర్ధరాత్రి ఒక మోస్తారుగా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. దీంతో ఆలయాలకు భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. అయితే అర్చకులు స్వామివారకి ముందుగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అ లాగే రెడ్డిపల్లి కృష్ణ చంద్ర బాబాజీ మఠంలో స్వామివారికి అర్చ కులు ముద్దు రామశర్మ భక్తులచేత తమలపాకులతో పూజ చేయించారు. అలాగే మద్ది, రెడ్డిపల్లి, ఇసుకులపాలెం, తునివలస, గ్రామాలలో బారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలలో హిందూధర్మం పెంపొందిచడానికి రెడ్డిపల్లి గ్రామ యువకులు తునివలస, నర్సాపురం, పొట్నూరు, పద్మనాభం, మద్దిగ్రామాల మీదుగా హనుమాన్ బైక్ ర్యాలీ నిర్వహించారు. మద్దిగ్రామ జంక్షనులో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం, హనుమాన్ జయంతి ఒకేసారి రావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, వైసీపీ, టీడీపీ యూత్ అధ్యక్షులు కె .సత్యనారాయణ, బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆదర్శనీయ ఆత్మీయుడు సిఐ కొండ

## సంస్మరణ సభలో పలువురు వక్తల ఉద్ఘాటన

**అక్కయ్యపాలెం, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఆత్మీయ ఆదర్శనీయుడు విశ్రాంత సి.ఐ. కె.ఎస్.ఎన్.కొండ అని ఎసిపి వివేక్ నందా అన్నారు.విశ్రాంత పోలీస్ అధికారి కె.ఎస్.ఎన్.కొండ జీవితోత్సవ సంస్మరణ సభ స్థానిక చిల్డ్రన్ కరీనా థియేటర్ లో ఎస్.ఆర్.వేమన అధ్యక్షతన శనివారం జరిగింది.ఈ సందర్భంగా ఉద్యోగ నిర్వహణలో ఎసిపి ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పోలీస్ ఉద్యోగి కొండను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఎస్పీ శశిభూషణ్ మాట్లాడుతూ నేర విచారణలో కొండ మార్గం అనితర సాధ్యమని శ్లాఘించారు. విశ్రాంత జిల్లా జడ్జి డి.లీలావతి మాట్లాడుతూ కుటుంబ, సామాజిక సంబంధాల అభివృద్ధిలో కొండ అనుసరించిన మార్గం అనుసరణీయమైనది అన్నారు.మరో విశ్రాంత జిల్లా జడ్జి మోర్త రాందాస్ మాట్లాడుతూ సామూహిక అభివృద్ధిని కాంక్షించి జీవితాచరణలో నిరూపించిన మహోన్నత మానవుడు కొండ అని అన్నారు. ప్రముఖ కవి కుటుంబ సభ్యుడు బడుగు భాస్కర్ జోగేష్ మాట్లాడుతూ కొండ కుటుంబం పట్ల ఎంత ప్రేమాస్పదంగా వ్యవహరించిందీ వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రముఖ కవి డా.బండి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రేమపూర్వక సహకారానికి కొండ పర్యాయ పదమని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ రామాంజనేయులు, ముత్యాలరావు మాట్లాడుతూ స్నేహానికి అచ్చమైన తార్కాణం కొండ అని అన్నారు. ప్రముఖ కవి సిహెచ్.రాం,డా.జికెడి ప్రసాదరావు రిటైర్డ్ ఎస్పీసుదర్శన్, ఎఎస్పీ



నరసింహారావు, సిఐ రమేష్, నిమ్మకాయల శ్రీనివాస్, సి.హెచ్.చౌదరి, పి.వి.నరశింహారావు, రమేష్, ఎస్.ఐ.కె.రవికిషోర్,ఎంవి రమణ,కృష్ణారావు,సోమి నాయుడు, ప్రముఖ పెన్నా సిమెంట్స్ అధినేత శ్రీధర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు పెదబాబు, నాయక్, కుటుంబ సభ్యులు కాశి మహారాజ్ ,కాశి భరణీ కుమార్, జి.సబితాదేవి, కె.శ్రీనివాస రాజు,కాశి గణపతిరావు,కాశి శ్రీనివాస రావు, కాశి సురేష్, బి.ఈశ్వరమ్మ, జి.అనంతలక్ష్మి,యుపి లక్ష్మణరావు,అధిక సంఖ్యలో అభిమానులు స్నేహితులు , పోలీస్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు ,పురప్రముఖులురాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు



- దోమలు నివారించుట ద్వారా వ్యాధిని అరికట్టవచ్చ
- జండా ఊపి ర్యాలీ ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారుణి బి.మీనాక్షి

**శ్రీకాకుళం, జూన్ 1, మేజర్‌న్యూస్:** దోమలు నివారించుట ద్వారా వ్యాధిని అరికట్టవచ్చుణి, జూన్ నెలలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని డి.ఎం.అండ్.హెచ్ఓ బి.మీనాక్షి అన్నారు. జూన్ 1 నుండి 30 వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సంధర్భంగా ప్రజలలో అవగాహన కల్పించుటకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు ఆరోగ్య, మునిపల్, సచివాలయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి డి.ఎం.అండ్.హెచ్ఓ బి.మీనాక్షి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి మాట్లాడుతూ ఈ మాసంలో మలేరియా మరియు డెంగీ వ్యాధులయొక్క నియంత్రణచర్యలను ప్రతి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా నిర్వహిస్తున్నామని. 2016 సంవత్సరం నుండి మలేరియా, డెంగ్యు కేసులు తగ్గుతూ వస్తుందని తెలియచేయుటకు ఆనందంగా ఉందన్నారు. డెంగ్యు 2021 లో 117 కేసులు, 2022 లో 89 కేసులు, 2023 లో 54 కేసులు, 2024 లో 5 కేసులు ఇంతవరకు గుర్తించడమైనదిని. మలేరియా 2021 లో 22 కేసులు, 2022 లో 9 కేసులు, 2023 లో 11 కేసులు, 2024 లో 1 కేసుఇంతవరకు మలేరియా నమోదు అయినవి. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియాకు సంబంధించి నిర్ధారణ పరీక్షల జరిపి మందులు పంపిణీ చేయడంజరుగుతుందన్నారు.

**మలేరియా వ్యాధి లక్షణాలు**

రోజు విడిచి రోజు జ్వరం, వనుకుతో కూడిన జ్వరం, తలనొప్పి, ఒంటి నొప్పులు, వాంతులు చెమటలు పట్టుట, తీవ్రమయిన కేసులలో ఫిట్స్ మరియు అపస్మారక స్థితి మలేరియా వ్యాధి లక్షణాలన్నారు.

**తీసుకొనవలసిన జాగ్రతలు**

ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలి. పడుకు నేటప్పుడు దోమతెరలు తప్పనిసరిగా వాడాలి . గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం వారు చేయు కీటకనాశిని పిచికారీ, తప్పనిసరిగా చేయుంచుకోవాలి పిల్లలకు చేతులు, కాళ్లకు నిండుగా ఉండే దుస్తులు వే యాలి. సొంత చికిత్స చేయకుండా దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి రక్త పరీక్ష చేయించు కోవాలి మరియు వైద్యులు సూచించిన మందులు తప్పనిసరిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పి.వి సత్యనారాయణ, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, ప్రముఖ సంఘ సేవాకర్త మంత్రి వెంకటస్వామి, మలేరియా కృన్సల్టెంట్ శ్రీకాంత్, ఎస్.యు.ఓ కె సూరిప్ప రావు, ఎం నరసింహులు, మురళీ సాయికుమార్, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎ.ఎన్.ఎం . మలేరియా నివారణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోతే పోరాటం



**బొబ్బిలి, జూన్ 1, మేజర్‌న్యూస్:** ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోతే పోరాటం చేస్తామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకర రావు అన్నారు. సిఐటియు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండలు తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకపక్క ఎండలు తీవ్రత మరోపక్క విద్యుత్ కోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో లోవోల్టేజ్ సమస్యతో విలువైన ఎలక్ట్రికల్ సామగ్రి కాలిపోవడంతో ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. అధిక మొత్తంలో బిల్లులు వసూలు చేస్తున్న ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోవడం అన్యాయమన్నారు. విద్యుత్ కోతలను నివారించి నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలను నివారించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోతే విద్యుత్ శాఖ ఇఇ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామన్నారు.

## కొత్తకోట సిఐ ఆధ్వర్యంలో సర్కిల్లో పెట్రోలింగ్



**రావికమతం, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఎగ్జిట్ పోల్స్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సర్కిల్ పరిధిలో పెట్రోలింగ్ చేస్తున్నామని కొత్తకోట సిఐ అప్పలనాయుడు తెలిపారు. కొత్తకోట రావికమతం రోలుగుంట బుచ్చయ్యపేట స్టేషన్ పరిధిలో సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్నామని వివరించారు. ప్రస్తుతం 144 సెక్షన్ తో పాటు పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్నందున ముగ్గురు కన్నా ఎక్కువమంది ఒకే ప్రాంతంలో ఉండకూడదన్నారు. ఎన్నికల గెలుపు ఓటమిలిపై రాజకీయ పార్టీల నాయకులు నాయకులు, అభిమానులు ఎటువంటి వివాదాలు ఘర్షణలకు పాల్పడరాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రావికమతం ఎస్సై ధనుంజయ నాయుడు తదితరు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా పూజలు



**తగరపువలస, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఆంజనేయ స్వామి జయంతిని పుష్కరించమని తగరపువలస గాంధీ బొమ్మ నగరపు మీది వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు జీవీఎంస్ ఫస్ట్ డివిజన్ ఉపాధ్యక్షులు దొంతలపైడ్రాజు దంపతుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి పూజలు చేయడం జరిగింది. సూరిబాబు మాట్లాడుతూ జూన్ 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ లో ఏటువంటి అంచనీయ సంఘటన జరగకుండా ఆంజనేయ స్వామి వేడుకోవడం జరిగింది. గంట శ్రీనివాసరావు అత్యధిక మెజార్టీతో గెలవాలని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం రావాలని చంద్రబాబునాయుడు సీఎం కావాలని దేవుని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తమ్మిన సూరిబాబు, తగరపు వలస గ్రామ పెద్దలు తమ్మిన సూరి రాములు సీనియర్ నాయకులు నరవరా మా రావు, బీసీల అధ్యక్షులు దొంతల సూర్య, యూత్ సెక్రెటరీ దండి చంటి, విశాఖ పార్లమెంటరీ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు గిడు తూరి శ్రీను, యువ నాయకుడు తమ్మిన శ్రీను, బిజెపి నాయకులు పిల్ల తాతాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు పందిరి తారకేష్ సారిక మధు తదితరులు పాల్గొన్నారు.

## సహజ మామిడి పండ్ల సంతకు తరలి వచ్చిన నగరవాసులు!



**విశాఖపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** నగరంలోని ఎంవిపి కాలని గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన సహజ మామిడి పండ్ల సంతకు నగర వాసులనుంచి మంచి స్పందన కనపడుతోందని ప్రకృతి వ్యవసాయదారుల సేవాసంఘం రాష్ట్ర కమిటీ ప్రతినిధి పిఎల్ఎన్ రాజు తెలిపారు. సహజ సిద్ధంగా పండించి మగ్గించిన వివిధ రకాల జాతుల మామిడి పళ్ళను కొనుగోలు చేసేందుకు నగర వాసులు అధిక సంఖ్యలో తరలిరావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం ప్రకృతి వ్యవసాయ దారుల సేవా సంఘం ఎంవిపి కోలనీ గిరిజన భవన్లో మామిడి పళ్ళ ప్రదర్శన మరియు అమ్మకం కార్యక్రమం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతీ నెల చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మామిడి రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో మామిడి రైతులతో రెండు రోజులు పాటు మామిడి పళ్ళ ప్రదర్శన మరియు అమ్మకం ఏర్పాటు చేసామన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే తలంపుతో మామిడి పళ్ళ సంతను ప్రతీ సంవత్సరం విశాఖపట్నం లో ఏర్పాటు చేయాలని నిర్ణయించా మన్నారు. మామిడిని సాగు చేస్తున్న రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తులసి నేచురల్స్ సత్యన్నారాయణ, పాలెం నేచురల్స్ చవ్వాకుల అశోక్, వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఎఫ్ఎల్ సమస్తా బాండ్ల ద్వారా రూ.వెయ్యి కోట్లు సేకరణ

**విశాఖపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఐఐఎఫ్ఎల్ సమస్త ఫైనాన్స్, అనేది భారత దేశంలో అతి పెద్ద నాన్ బ్యాంకింగ్ మైక్రో ఫైనాన్స్ సంస్థ(ఎన్బిఎఫ్సి-ఏంఎఫ్ఐ), ఇది సూరక్షితమిన బాండ్స్ సామాజిక జారీ ద్వారా వెయ్యి కోట్లు సేకరించనుందని ఐఐఎఫ్ఎల్ సమస్త ఫినాన్స్ ఎండీ, సీఈవో వెంకటేష్ తెలిపారు. మూలధన వృద్ధి, వ్యాపార ఎదుగుదల కోసం ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బాండ్స్ 10.50 శాతం ఆఫర్ చేస్తున్నాయన్నారు. అధిక సంరక్షణ అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ జారీ సోమవారం, జూన్ 3, 2024 న మొదలవుతుందని, జూన్ 14 , 2024 శుక్రవారం ముగుస్తుందని తెలిపారు. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ రూ. 800 కోట్ల వరకు (మొత్తం రూ. 1,000 కోట్లకు) ఓవర్-సబ్‌స్క్రిప్షన్‌ను నిలుపుకోవడానికి గ్రీన్-షూ ఎంపికతో కలిపి రూ. 200 కోట్లకు బాండ్లను జారీ చేస్తుందన్నారు. 60 నెలల కాలవ్యవధికి సంవత్సరానికి 10.50 శాతం అత్యధిక కూపన్ రేటును అందిస్తాయన్నారు. ఎన్సీడీ 24 నెలలు, 36 నెలలు, 60 నెలల కాల వ్యవధిలో అందుబాటులో ఉంటుందన్నారు. వడ్డీ చెల్లింపు ఫ్రీక్వెన్సీ ప్రతి సిరీస్‌కు నెలవారీ, వార్షిక ప్రాతిపదికన అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## రాజులు తాళ్లవలసలో అక్రమ మద్యం పట్టివేత



**భీమునిపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలం, రాజులు తాళ్లవలస గ్రామంలో ఎ.శ్రీను అనే వ్యక్తి అక్రమంగా మద్యం కలిగివున్నందున అతని వద్దనుండి 11 మద్యం సీసాలను (11 నిప్ బాటిల్స్, 180 ఎమ్. ఎల్.) స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనదని భీమిలి సబ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. చిన్నం నాయుడు తెలిపారు.

## 4వ తేదీన మద్యం దుఖాణాలు మూసివేత

**విజయనగరం బ్యూరో, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఓట్ల లెక్కింపు జరిగే జూన్ 4వ తేదీన జిల్లాలో మద్యం షాపులన్నిటినీ మూసివేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు జిల్లాలోని అన్ని ప్రభుత్వ మద్యం దుఖాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, సంకిలి లోని డినేచర్డ్ ఇథనాల్ యూనిట్, డినేచర్డ్ స్పిరిట్ మొలాసిస్ యూనిట్స్, మెథనాల్ యూనిట్లు, కల్లు దుఖాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. 3వ తేదీ సాయంత్రం 6 గంటలు నుంచి 4వ తేదీ మంగళవారం రోజంతా వీటన్నిటినీ మూసివేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షిపాతంగా నిర్వహించేందుకు ఈ డ్రైడే నిబంధనలను పాటించాలని ప్రకటనలో కోరారు. డ్రైడే రోజు మద్యం సేవించడం, కలిగి ఉండం, త్రాగడం నేరమని, దానిని అతిక్రమించినవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ పూజలు



**తెర్లాం, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల లో హనుమ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాముల వలస పెరు మాలి ఆమిటి కునాయ వలస వి. చిన్నయ్య పేట టెక్కలి. వలస కాగాం గ్రామాల్లో అభయాంజనేయ స్వామి విగ్రహా నికి పూజలు భజనలు నిర్వ హించారు.. పెరు మాలి లో క్షత్రియ యూత్ అధ్వర్యంలో దంపతులు భక్తులు కుంకుమ పూజలు తమల పాకులతోను నిమ్మ కాయ లు మాలలు తయారు చేసి స్వామి వారి మెడలో వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన కార్య క్రమంలో అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## నాగూరులో ఘనంగా హనుమత్ జయంతి ఉత్సవాలు

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కన్వీనర్ మధు



**గరుగుబిల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమత్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హనుమత్ జయంతి సందర్భముగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదనరావు, మాజీ జడ్పిటిసి సభ్యురాలు అక్కేన జగదీశ్వరి తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా హనుమత్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.

## కౌంటింగ్ సమయంలో శాంతిభద్రతలకు సహకరించాలి

### - పాలకొండ డి.ఎస్.పి జీ వి కృష్ణారావు వెల్లడి
### - విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదు



**గరుగుబిల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివ ర్సిటీలో ఈనెల 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపధ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని పాలకొండ డి.ఎస్.పి జీ వి కృష్ణారా వు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో శనివారం ఈనెల నాలుగవ తేదీన ఉల్లిభద్ర గ్రామ సమీపంలోని హార్టికల్చర్ యూనివర్సిటీలో కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో గ్రామస్తులతో సమావేశం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎస్ పి కృష్ణారావు మాట్లాడుతూ ఓట్లు లెక్కింపు కేంద్రం డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ ఉల్లిభద్ర గ్రామ సమీపంలో ఉన్నందున కుటుంబ సభ్యులు తప్ప బంధువులు ,ఇతర వ్యక్తులు ఉండకూడదని స్పష్టం చేశారు. ఫలితాల వెల్లడి సమయంలో ప్రతి ఒక్కరు శాంతియుతంగా వ్యవహరిం చాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించ రాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై వై అమ్మనరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ డి.పార్వతి



**శ్రీకాకుళం, జూన్ 1, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, శ్రీకాకుళంలోని ఏడీ DME/సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, శ్రీకాకుళంలోని డాక్టర్ స్వామి నాయుడు పదవీ విరమణ అనంతరం ఇంచార్జ్ సూపరింటెండెంట్ గా అదనపు భాద్యతలు డా. పార్వతి వారికీ ఇచ్చినట్లు ఒక ప్రకటనలో సూపరింటెండెంట్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, శ్రీకాకుళం వారు తెలియచేసారు డా డి. పార్వతి, గైనకులజీ మెడికల్ కాలేజీ శ్రీకాకుళం వారు ఇంచార్జి సూపరెంట్‌గా ప్రభుత్వం ఆసుపత్రి, శ్రీకాకుళంలో మే 31సాయంత్రం పదవీ భాద్యతలు స్వీకరించారు.

## ఘనంగా హనుమాన్ జన్మదిన వేడుకలు



**సారవకోట, జూన్ 1, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం వాండ్రాయి పంచాయతీ బెజ్జి గ్రామం లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు ఉదయం స్వామి పూజలతో పాటు అన్నదానకార్యక్రం లో గ్రామప్రజలు అధికసంఖ్యలో పాల్గున్నారు ఈ కార్యక్రమంలో వాండ్రాయి పంచాయతీ సర్పంచ్ పోలాకి చిన్నబాబు మరియు ఆలయ పూజారి అలాగే ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గున్నారు.

## షిరిడిసాయిబాబా ఆలయంలో ఘనంగా లక్షపుష్పార్చన

### - వార్షికోత్సవం సందర్భంగా వారంరోజులు పూజాకార్యక్రమాలు
### - లక్ష పుష్పార్చనలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

**గరుగుబిల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో నిర్వహిస్తున్న 22వ వార్షికోత్సవము లో భాగంగా శనివారం లక్ష పుష్పార్చన కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకర హారతి, పాలాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విగ్నేశ్వరపూజ, శ్రీసాయిఅష్టోత్తర శతనామావళి పూజాకార్య క్రమం అనంతరం శ్రీషిరిడి సాయిబాబాకు లక్షపుష్పార్చన కార్యక్రమమును అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. లక్షపుష్పార్చన కార్యక్రమం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. వార్షికోత్సవం సందర్భముగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించ దంతో పాటు 18వ అఖండ సాయి నామ సప్తాహం సందర్భంగా వారం రోజులు పాటు ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి నామ సంకీర్తనను విజయవాడ నుంచి వచ్చిన ప్రత్యేక భజన బృందంతో పాటు భక్తులు ఆలపించారు. ఆదివారం సుదర్శన హెూమములు జరుగుతాయని పేర్కొన్నారు. మూడవ తేదీన మహా రుద్రాభిషేకం కార్యక్రమమును



ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మూడు, నాలుగు ,ఐదవ, తేదీలలో వార్షికోత్సవ పూజలుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో సాయి భిక్షా యాత్ర కార్యక్రమం జరుగు తుందన్నారు. నిర్వహించ నున్నామన్నారు. 6వ తేదీన ఉదయం 7 గంటలనుండి శ్రీ స్వామివారి మూలవిరాట్ కు క్షీరాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు తోపాటు మధ్యా హ్నం అన్నసమారాధన కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరిం చాలని కోరారు.

## న్యూరాలజీ విభాగంలో డాక్టర్ రవిచంద్‌కు 4వ ర్యాంక్



**గరుగుబిల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వైద్యవిద్య సూపర్ స్పెషాలిటీ కోర్సులలో న్యూరాలజీ విభాగంలో జాతీయస్థాయిలో డాక్టర్ శంబంగి రవిచంద్ నాలుగవ ర్యాంకు సాధించాడు. పార్వతీపురం మన్యం జిల్లా

### - జాతీయస్థాయిలో చక్కని ప్రతిభ కనబరిచిన డాక్టర్ రవిచంద్
### - డాక్టర్ రవిచంద్ ను అభినందించిన పలువురు
### - డాక్టర్ రవిచంద్ స్వగ్రామం మార్కొండపుట్టి గ్రామం

మార్కొండపుట్టి గ్రామానికి చెందిన డాక్టర్ శంబంగి రవిచంద్ హైదరాబాద్ ఉస్మా నియా మెడికల్ కాలేజీలో ఎం బి బి ఎస్ పూర్తి చేశారు. అనంతరం ప్రముఖ విశ్వవిద్యాలయం బనారస్ హిందూ యూని వర్సిటీలో ఎండి జనరల్ మెడిసిన్ ను పూర్తిచేశారు. న్యూరాలజీ విభాగంలో జాతీయస్థాయిలో రవిచంద్ నాలుగవ ర్యాంకు సాధించడం పట్ల మార్కొండపుట్టి గ్రామానికి చెందిన పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు. మార్కొండపుట్టి గ్రామానికి చెందిన రవిచంద్ తండ్రి శంభంగి తిరుపతి రావు వ్యవసాయం చేస్తుండగా, తల్లి జ్యోతీశ్వరి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తు న్నారు. జాతీయస్థాయిలో న్యూరాలజీ విభాగంలో నాలుగవ ర్యాంకు సాధించడం పట్ల తల్లి దండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ప్రతివారం పేస్లిప్పులు ఇవ్వాలి

**మాడుగుల, జూన్ 1, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఇరట నరసింహమూర్తి డిమాండ్ చేశారు. శనివారం మాడుగుల మండలం కాశీపురం పంచాయతీలో పెదకూర్మనాదపురం, ద్వారకానగర్, చినకూర్మ పని ప్రదేశాలలో పర్యటించి కూలీలతో మాట్లాడారు. పని చేస్తున్న ఉపాధి కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజుకు 300 రూపాయలు కూలి ఇస్తున్నామని చెప్పినా కూలీలకు అమలు కావడం లేదన్నారు. ఎవరు ఎంత కూలి పడుతుందో తెలుసుకునే విధంగా గతంలో పేస్లిప్ప ఇచ్చేవారు ఇప్పుడు ఇవ్వడం లేదన్నారు. ఎండవేడికి ప్రభుత్వం ఉపాధి కూలీలకు టెంట్లు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు సౌకర్యం కల్పించాలని 30 శాతం వేసవి అలవెన్సు ఇచ్చి ఆదుకోవాలని, ప్రతి 15 రోజులకి ఒకసారి పని చేసిన కూలి డబ్బులు ఇవ్వాలని పని ప్రదేశంలో మెడికల్ కిట్లు పెట్టాలని సంవత్సరానికి ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని



పని ప్రదేశంలో కూలీలు దురదఅష్టవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఆ కుటుంబానికి ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకునాయుడు, తలుపులునాయుడు. జోగా కృష్ణారావు, నక్కని కోటేశ్వరరావు, నెల్లూరు శ్రీను, నెల్లూరు పోతురాజు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలి

### అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



**మాడుగుల, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని జిల్లా ఎస్పీ కేవీ.మురళీకృష్ణ కోరారు. మాడుగుల శ్రీకన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో శాంతి భద్రతల పరిరక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో వ్యవహరించి, జిల్లాలో ఎన్నికల సరళిని ప్రశాంతంగా జరిపేందు కు సహకారం అందించినందుకు గాను అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. అదే విధమైన సంయమనం, సహకారం కౌంటింగ్ ముగిసే వరకు పాటించాలని తెలియజేశారు. కౌంటింగ్ కు ముందుగానీ, కౌంటింగ్ రోజు గాని, కౌంటింగ్ తర్వాత గాని ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నామని, కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎటువంటి మొబైల్ ఫోన్స్ కానీ, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కానీ, పెన్ పేపర్ మొదలగు వాటిని అనుమతించరని తెలిపారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు చేయకూడదని, మందుగుండు సామాగ్రిని కాల్చకూడదని, ఎవరు కూడా గుంపులుగా ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని, ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఎవరైనా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను మీరి వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర సమయాలలో నమోదు చేసే కేసులు కన్నా, ఎన్నికల సమయంలో నమోదు చేసే కేసుల యొక్క తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, కె.కోటపాడు సీఐ స్వామినాయుడు, వి.మాడుగుల ఎస్సై దామోదర్ నాయుడు, చీడికాడ ఎస్సై నారాయణరావు, కె.కోటపాడు ఎస్సై లక్ష్మీనారాయణ, దేవరపల్లి ఎస్సై నాగేంద్ర, మండల రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## నౌపడలో లో వోల్టేజీ సమస్య

### స్థానికంగా ఉండని నౌపడ లైన్ మాన్

**సంతబొమ్మాళి, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ సబ్ స్టేషన్ పరిధి నౌపడ గ్రామంలో బజారు వీధి, పెద్ద వీధి,, కర్రి వీధి, గిన్నెవీధి, టెక్కలి వీధి లలో గత కొద్దిరోజులుగా లో వోల్టేజీ సమస్య బాగా పెరిగిందని దీంతో ఇళ్లలోని విద్యుత్ ఉపకరణాలు కొన్ని కాలిపోతుండగా మరికొన్ని అసలు పనిచేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని, స్థానికంగా ఉండాల్సిన లైన్మెన్ ఉండడం లేదని విమర్శిస్తున్నారు. ఎక్కడా లో వోల్టేజి సమస్య రానివ్వమని చెబుతున్న అధికారులు ఇక్కడ మాత్రం ఎందుకు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నిస్తే ఎస్టిమేషన్లు వేయాలి ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలి అని మాటలు చెబుతున్నారే తప్ప సమస్య పరిష్కరించడం లేదని వాపోతున్నారు. నౌపడ సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మాన్ గ స్థానికంగా ఉండకపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. లైన్ మాన్ స్థానికంగా ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఓ పక్క ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం మరోపక్క రాత్రులలో లో వోల్టేజీ సమస్యతో మహిళలు చిన్నపిల్లలు వృద్ధులు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని క్షణమే లో వోల్టేజి సమస్య పరిష్కరించాలని గేదెల దుర్గారావు లోపింటి రాజా, లక్కోజి శ్రీనివాస్ తో పాటు స్థానికులు కోరుతున్నారు. దీనిపై సంతబొమ్మాళి ఏఈ శివకుమార్ కు వివరణ కోరగా ఇంతవరకు నౌపడలో లో వోల్టేజ్ సమస్య తన దృష్టికి రాలేదని తక్షణమే పరిశీలించి చర్యలు చేపడుతామని లో వోల్టేజీ సమస్య లేకుండా సమస్య పరిష్కరిస్తామన్నారు.

## కన్నుల పండుగగా హనుమత్ జయంతి వేడుకలు



**సంతబొమ్మాళి, జూన్ 1, మేజర్‌న్యూస్:** నిత్య బ్రహ్మ చారి నవ వ్యాకరణ పండి తుడు రామ భక్తుడు దుష్ట సంహారుడు అయిన ఆంజ నేయ స్వామి హనుమ త్ జయంతి వేడుకలు పూజ లు సంతబొమ్మాళి మండ లంలో వైభవంగా దేవాల యాల్లో నిర్వహించారు. వేకోజముండే పలు గ్రామా ల్లో దేవాలయాల్లో స్వామికి పంచామృత అభిషేకాలు విశేష అభిషేకాలు నిర్వహించి భక్తులు ధరించారు. సెలకపేట అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద విశేష తమలార్చనలు నిర్వహించారు. నౌపడ అభయాంజనేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కోటపాడు, భావనపాడు గ్రామాల్లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భక్తులు విశేషంగా శుభ కలశాలతో శోభాయాత్ర నిర్వహించి స్వామికి మహా అభిషేకాలు నిర్వహించారు. సంతబొమ్మాళి బోరుభద్ర, నౌ పడ శ్రీ లక్ష్మీ నారాయణ దేవస్థానం లో స్వామికి విశేష అలంకారాలు ప్రత్యేక సింధూర పూజలు నిర్వహించారు. శనివారం నాడు మండలం మొత్తంగా హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా ఘనంగా భక్తిశ్రద్ధలతో భక్తులు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ



**జి.మాడుగుల, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహకులకు ఒక రోజు ప్రత్యేక శిక్షణతో పాటు మెనూ ప్రకారం వంటల పోటీలు నిర్వహించినట్లు జిమాడుగుల మండల విద్యాశాఖ అధికారి బాబూరావు పడాల్ తెలిపారు. స్థానిక బాలికల పాఠశాలలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించి అందులో హాజరైన 200 మంది మధ్యాహ్న భోజన నిర్వాహకులు మధ్య పోటీలను నిర్వహించారు. ఈనెల 12 నుండి పాఠశాలలు పునః ప్రారంభం అవుతుండటంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు వండి పెట్టాలని ఆయన సూచించారు. విద్యార్థులకు పెట్టే మెనూ ప్రకారం శిక్షణ కార్యక్రమం నిర్వహించి, అనంతరం పోటీలను నిర్వహించారు. విజేతలుగా జి.మాడుగుల ఎంపిపి స్కూల్, మొదటి స్థానం, జి. పీ స్కూల్ నేరేడు వలస రెండో స్థానం , ప్రభుత్వ ఉన్నత పాఠశాల మూడో స్థానం, లో నిలిచిందని ఆయన తెలిపారు. విద్యార్థులకు పెట్టే ఆహారంలో నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఎం జే డి అప్పారావు నాయుడు, కోఆర్డినేటర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

### పెద్దూరులో అన్నసమారాధన కార్యక్రమం
### - అధిక సంఖ్యలో అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు



**గరుగుబిల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా మండల పరిధిలో ని ఆయా గ్రామా ల్లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆల యాల్లో శనివారం ప్రత్యేక పూజ కార్యక్ర మాలు జరిగాయి. మండల పరిధిలోని పెద్దూరు, గరుగుబిల్లి, గొట్టివలస, తదిత రు గ్రామాల్లోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దూరు గ్రామంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు, తదితరుల ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమ మును నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో పెద్దూరు గ్రామంతో పాటు పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదంను స్వీకరించారు.

## వడదెబ్బ గురు కాకుండా జాగ్రత్త తీసుకోవాలి డాక్టర్ శిరీష



**రామభద్రపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** వడదెబ్బ గురు కాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రాంభద్రపురం పీహెచ్చై అధికార ఏ ఎల్ జి శిరీష సూచించారు మండలంలోని రొంపిల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు రోగులకు పరీక్షలు నిర్వహించారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలు అవసరమైతే బయటికి వెళ్లాలి తప్ప బయటికి వెళ్ళరాదు అని తెలిపారు బయటికి వెళ్లేటప్పుడు తలపై టోపీగోబ్బ గొడుగుపెట్టుకోవాలని ఆమె సూచించారు అనంతరం షుగర్ పేషెంట్లు మందులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నడిమింటి వాసుదేవరావు వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**వంగర, జూన్ 1, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో అంగరంగ వైభవంగా హను మాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. మండలంలో ప్రతీ గ్రామంలో జయంతి ఉత్సవాలు ఘనంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఆరతులు, అభిషేకాలు నిర్వహించారు. ఎక్కడ చూసినా హనుమంతుని కథలు, గీతాలతో దివ్య వాతావరణం నెలకొంది. పూజలు, ఉత్సవాల అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచటం, గ్రామాల్లో అన్న సమారా ధన కార్యక్రమాలను జరిపారు. మన పండుగల్లో హనుమాన్ జయంతి ముఖ్యమైంది. ఆంజనేయస్వామి ధైర్యానికి ప్రతీక.శక్తిసామర్థ్యాలకు ప్రతిరూపం. సముద్రం దాటి లంక చేరాడు. ఆకాశమార్గంలో పయనించి సీతమ్మవారి జాడ కనిపెట్టాడు. సంజీవనీ పర్వతాన్నే పెకిలించి తీసుకొచ్చిన వీర హనుమాన్ శక్తియుక్తులను కీర్తించడం సాధ్యమా?! బుద్ధిలో శ్రేష్ఠుడు,రాక్షస సంహారకుడు,మహాబలవంతు డు,మహా దీర మంతుడు శ్రీరామ భక్తాసురుడు,అంజనీ సుతుడు, భక్తుల పాలిట కల్పవృక్షం,వాయు పుత్రుడు గా అభివర్ణిస్తున్నారు. హనుమజ్జయంతి సందర్భంగా పంచముఖ హనుమాన్, పాదరస హనుమాన్ తదితర విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసారు. హనుమంతుడు అంతులేని పరాక్రమశాలి అయ్యుండీ రాముడి సేవలో గడపడానికే ప్రాధాన్యత ఇచ్చాడు. ఆంజనేయునికి శ్రీరాముడంటే ఎంత భక్తిప్రపత్తులు అంటే, తన మనసునే మందిరంగా చేసి ఆరాధించాడు. హనుమంతుడు గుండె చీల్చి చూపగా సీతారాములే దర్శనం ఇచ్చారు. శ్రీరాముని, సీతమ్మతల్లి కంటే మిన్నగా ప్రేమించాడు, హనుమంతుడుఒ కసారి హనుమాన్ సీతాదేవి నుదుట సిందూరం పెట్టుకోవడం చూసి,"నుదుట సిందూరం ఎందుకు పెట్టుకున్నావమ్మా" అని అడుగుతాడు. సీతమ్మ తల్లి నవ్వుతూ "శ్రీరాముడు దీర్ఘాయుష్కుడిగా ఉండాలని" అంటుంది. అంతే, హనుమంతుడు క్షణం ఆలోచించకుండా తన ఒళ్ళంతా సిందూరం పూసుకుంటా దుని అంటున్నారు.అదీ హనుమంతునికి రాముడి మీద గల నిరుపమానమైన భక్తి. హనుమంతుని భక్తికి ఇలాంటి తార్కాణాలు ఎన్నో! ఒక సందర్భంలో సీతమ్మ హనుమంతునికి రత్నాభరణాన్ని బహూకరించింది. హనుమంతుడు ఒక్కో పూసనూ కొరికి చూసి, విసిరేయసాగాడు. అదేమిటని అడగ్గా, "రామయ్య తండ్రి కనిపిస్తాడేమోనని ఆశగా చూశాను. నా స్వామి లేని రత్నాలు, స్వర్ణాలతో నాకేం పని?" అన్నాడు.వాయుపుత్రుడైన హనుమంతుడు గాల్లో పయనించగలడు. పర్వతాన్ని ఎత్తి, చేత్తో పట్టుకోగలడు. భూత ప్రేత పిశా చాల్లాంటి క్షుద్రశక్తులను తరిమికొట్టగలడు. నిత్యం హనుమంతుని నామస్మరణ చేసేవారికి ఎలాంటి ఆందోళనా దరిచేరదు. సదా ఆనందంగా ఉంటారు. ఇక హనుమజ్జయంతి విశేష దినాన మరింత భక్తిశ్రద్ధలతో హనుమం తుని అర్చిస్తారు. మండలంలో ఓనె మగ్గూరు, వంగర, ఎం.సీతారాంపురం, మద్దు వలస,రాజులగు మ్మడ,తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతినిఘనంగా నిర్వహించారు.

## సోషల్ మీడియాలో
# రెచ్చగొట్టే సందేశాలుంటే చర్యలు
### పాలకొండ డిఎస్పీ జీ. వి. కృష్ణరావు హెచ్చరిక



**పాలకొండ, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా లేదా వాట్సాప్ లలో ఎటువం టి విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు పోస్టు చేస్తే ఆ గ్రూప్ అడ్మిన్స్ పూర్తి భాద్యత వహించాలని పాల కొండ డిఎస్పీ జీ. వి. కృష్ణ రావు హెచ్చరిం చారు. శని వారం ఆయన ఒక్క ప్రకట నలో తెలిపారు. సోషల్ మీడియా లేదా వాట్సాప్ లలో ఎగ్జిట్ పోల్స్ తరువాత ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాద న్నారు.ఎవరైనా అటువంటి సందేశాలు, ఫోటోలు పంపిన యెడల గ్రూప్ అడ్మిన్స్ దే పూర్తి భాద్యత అన్నారు అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి అని అందుకే గ్రూప్ అడ్మిన్లు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సోషల్ మీడియా మాధ్యమాల అడ్మిన్ లకు పాలకొండ డిఎస్పీ జీ. వి. కృష్ణరావు సూచించారు.

# చిత్ర లేఖనం పై అవగాహన



**పాలకొండ, జూన్ 1, మేజర్‌న్యూస్:** స్థానిక శాఖా గ్రంథాలయం లో వేసవి శిబిరం 18 వ రోజు లో భాగంగా డ్రాయింగ్ మాస్టర్ జి.మురళి పిల్లలకు చిత్ర లేఖనం లో ఆయిల్ పెయింటింగ్ ఎలా చూసి నేర్చుకోవాలో వివరంగా చెప్పారు. కోల్డ్ మైనపు, రెసిన్లు మరియు వార్నిష్‌లతో సహా నూనెతో ఉపయోగించగల ఇతర మాధ్యమాలు ఉన్నాయి. పెయింట్ యొక్క అపారదర్శకత, పెయింట్ యొక్క షీన్, పెయింట్ యొక్క సాంద్రత లేదా 'బాడీ' మరియు బ్రష్‌స్ట్రోక్‌ను పట్టుకోవడం లేదా దాచిపెట్టే పెయింట్ సామర్థ్యాన్ని సర్దుబాటు చేయడంలో ఈ అదనపు మీడియా పెయింటర్‌కు సహాయపడుతుంది. పెయింట్ యొక్క ఈ అంశాలు ఆయిల్ పెయింట్ యొక్క వ్యక్తీకరణ సామర్థ్యంతో దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. ఇందులో పిల్లలు చాలా మంది పిల్లలు పాల్గొన్నారు. ఇంఛార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

## సబ్ జైల్‌ను సందర్శించిన
# జిల్లా జడ్జి జునైద్ అహమ్మద్ మౌలానా



**పాలకొండ, జూన్ 1, మేజర్‌న్యూస్:** పాలకొండ సబ్ జైల్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహమ్మద్ మౌలానా సందర్శించారు.జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశముల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జునాయిద్ అహ్మద్ మౌలానా శనివారం పాలకొండ సబ్ జైల్లను సందర్శించారు. జైళ్ల యొక్క పరిసరాల పరిశుభ్రత మరియు వాటి యొక్క లివింగ్ కండిషన్ జిల్లా న్యాయమూర్తి పరిశీలించారు.ఈ సబ్ జైల్లో గల ముద్దాయిలందరిను పేరు, పేరునా వారి యొక్క యోగ క్షేమములను, వైద్య సదుపాయాలను, పరిశుభ్రతను గురించి అడిగి జిల్లా న్యాయమూర్తి తెలుసుకున్నారు.ఈయన తో పాటు న్యాయవాదులు ఎం. వెంకటేశ్వర రావు, బొడ్డు రామ్మేహనారావు, ముని స్వామి తదితరులు వున్నారు.

# పిడుగుపాటుకు గిరిజన యువకుడు మృతి



**అరకులోయ, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం అరకులోయకు సమీపంలో ఉన్న పద్మాపురం గ్రామంలో పిడుగుపాటుకు ఓ గిరిజన యువకుడు మృతి చెందగా, మరో గిరిజన యువకుడు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యా డు. ఈ ప్రాంతంలో శనివా రం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులు, ఈదురుగా లులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆకాశం మేఘా వృతమై ఒక్కసారిగా ఎడతెరి పి లేకుండా ఏకధాటిగా భారీ వర్షం కురవడం, అదే సమయంలో భీకర శబ్దంతో పద్మాపురం క్రీడా మైదాన పరిసరాల్లో పిడుగు పడింది. పద్మాపురం క్రీడా మైదానంలో వాలీబాల్ ఆడుతున్న గిరిజన యువకుల ఆటను తిలకిస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా పిడుగు పడింది. దీంతో నీలగరి చెట్టు కింద నిలబడి వాలీబాల్ ఆటను తిలకిస్తూ ఉన్న ఇద్దరు గిరిజన యువకుల్లో ఓ గిరిజన యువకుడు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మరణించాడు. మృతుడితో ఉన్న మరో గిరిజన యువకుడు తీవ్ర గాయాలకు గురయ్యాడు. పిడుగుపాటు ఘటనలో హుకుంపేట మండలం, పాతకోట పంచాయతీ, గున్న గుమ్మి గ్రామానికి చెందిన గెమ్మెలి.రంగారావు దుర్మరణం చెందగా, అదే గ్రామ వాస్తవ్యుడు సాయిబాబా గాయాలతో చికిత్స కోసం స్థానిక వైద్య విధాన పరిషత్ కమ్యూనిటీ ఆసుపత్రిలో చేరాడు. పద్మాపురం గ్రామంలో ఆటోల పోటీలు జరుగుతుండగా ఈ విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన గిరిజనులకు కంటతడి పెట్టించింది. ఇది ఇలా ఉండగా హుకుంపేట మండలం, దుర్గం పంచాయతీ, తోటకూరపాడు గ్రామంలో శుక్రవారం పిడుగుపాటుకు 19 మూగజీవులు మృత్యువాత పడ్డాయి. అడవికి మేతకు వెళ్లిన ఎద్దులు, ఆవులు, మేకలు పిడుగుపాటుకు బలయ్యాయి. ఈ సంఘటనతో ఆర్థికంగా నష్టపోయిన గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. పిడుగుపాటు వల్ల గిరిజనులు ప్రాణాలు కోల్పోతుండడమే కాకుండా వారి పశు వులకు నష్టం వాటిల్లుతోంది. ఈ అకాల వర్షాలు గిరిజనులకు తీవ్రంగా నష్టం చేకూరుస్తున్నాయని ఈ సందర్భంగా చెప్పక తప్పదు.

# ఘనంగా హనుమాన్ జన్మోత్సవం



**అరకులోయ, జూన్ 1, మేజర్ న్యూస్:** అరకులోయ పట్టణం లో శ్రీ హనుమాన్ జన్మోత్సవం శనివా రం ఘనంగా జరి గింది. అరకులోయ వర్తక సంఘం అధ్య క్షుడు, శ్రీ అభయాం జనేయ స్వామి వారి ఆలయ ప్రధాన నిర్వహకుడు కాపు గంటి. కృష్ణారావు ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయస్వామి జన్మోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా అరకులోయ పట్టణంలో భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. అంతకుముందు అరకులోయ ముఖ ద్వారంలో గల శ్రీ వీరాంజనేయ స్వామివారికి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజించారు. శ్రీ అభయాంజనేయ స్వామి జన్మోత్సవ వేడుకల సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ హనుమాన్ బ్రహ్మోత్సవ వేడుకల నిర్వహణలో శ్రీ హనుమాన్ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కాపుగంటి. హరిబాబు, మందారపు.నరసింగరావు, అక్షింతల. గునేశ్వరరావు. ముప్పిడి.కామరాజు, జగన్నాథం, సంతోష్, శ్రీను, బాలు, అప్పన్న, సంగీత్ కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పర్యాటకులు పాల్గొన్నారు.

# తోటపల్లి శివారు ఆయకట్టు రైతులే కాల్వల మరమ్మత్తులు



**వంగర, జూన్ 1, మేజర్‌న్యూస్:** వంగర మండ లంలోని ఎం.సీతా రాంపురం గ్రామ రైతులు చేయి, చేయి కలిపి కాల్వ కు స్వయంగా మరమ్మతులు చేపట్టారు.తోట పల్లి కుడి కాల్వ ఆయకట్టు శివారు గ్రామమై నందున, కాల్వ ఆకారం కోల్పో వటం,ఈ గ్రామం, మరికొన్ని గ్రామాలు ఈ కాల్వకు శివారు గ్రామాలైన ఎం.శీతా రాంపురం, తలగాం, శివ్వాం, మద్దివలస, వంగర తదితర గ్రామా లకు సకాలంలో ఖరీఫ్ సాగుకు నీరు అందిం చటం లేదన్నది స్పష్టంగా చెప్పక తప్పదు.దీనికి తోడుగా గత కొన్నేళ్లుగా కాల్వ ల్లో పూడికలను తొలగించక పోవటం,కాల్వల సీసీ లైనింగ్ పనులు చేపట్టనున్నరాన్న కారణం,లైనింగ్ పనులు మధ్యలో నిలిచి పోవటం వల్ల ను అటు లైనింగ్ ప నులుజరగక,ఇటు కాల్వల్లో పూడుక పోవ టంతోను, కాల్వల ను పూర్తిగా పట్టించు కోక పోవటం వల్ల ను కాల్వలు ముఖ్యంగా ఈ మండలం నకు సంబంధించి నంతవరకూ కాల్వలుపూర్తిగా పూడు కుపోవ టం వల్ల రైతులకు నీరందక,ప్రతీ ఏడాది ఈమండ ల ఆయకట్టు 12 గ్రామాల కు చెందిన అయ కట్టు రైతులు ఇబ్బందులకు గురికాక తప్ప టం లేదు. ఇలాంటి పరిస్థితి తోటపల్లి కుడి కాల్వ ఆయకట్టు గ్రామమైనఎం.సీతారాంపురం గ్రామ రైతులు తలోక పైసా,పైసా ఎత్తు కొని ఆగ్రామ ఆయకట్టుకు సంబందించిన కాల్వ లోపూడిక పనులు చేపిస్తున్నారు. పూర్తిగా ఆకారం కూడా కనిపించని కాల్వను రైతులు కాల్వను చేపించుకొంటూ పంటపొలాలకు నీరందించే విదంగా పూడుక పనులు మిషన్ తో చేపిస్తున్నారు. ఎం.సీతారాంపురం గ్రామం నకు చెందిన ఈ కాల్వ మరమ్మతు పనులు చేపట్టటం వల్ల తోటపల్లి కుడి ప్రధాన కాల్వ శివారు ఆఖరు గ్రామాలైన వంగర, శివ్వాం గ్రామాల్లో ఆయకట్టు పంట పొలాలకు కూడా నీరందే అవకాశాలుఉన్నాయి. అయితే ఎం.సీతారాంపురం నకు మీద నున్న తోట పల్లి కాల్వ లు మొక్కలు, చెత్తా, చెదారం తో పూడుకు పోయి ఉండ టం కూడా కింద నున్నటు వంటి ఈ కాల్వలో పూడుకు తొలగి స్తే కొంతవరకూ సాగు నీరు కాల్వల ద్వారా నీరు విడచి పెట్టిన 15,20 రోజులు తర్వా త నైనా ఇక్కడకు పంటపొలాల కు సాగు నీరు అందే వీలుం టుంది. అదే మీదనున్న టువంటి గ్రామాలకు సంబంధించిన కాల్వ పూడు కలు ప్రభుత్వంకానీ,రైతులు ఎవరో ఏదోవిధంగా చేపిస్తే తప్ప కింద గ్రామాలకు సాగునీరు సకాలంలో అందుతుందన్నది కష్ట తరంగానే చెప్పకతప్పదు.

# రగ్బీ ఛాంపియన్స్ అనంతపూర్ ,నెల్లూరు
### ముగిసిన రాష్ట్రస్థాయి రగ్బీ చాంపియన్షిప్

**భీమునిపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం జీవీఎంసీ 4వ వార్డు తిమ్మాపురం లోని విజ్ఞాన్ ఇంటర్నేషనల్ స్కూలు ప్లే గ్రౌండ్లో జరిగిన తొమ్మిదవ రాష్ట్రస్థాయి రగ్బీ బాలికల విభాగంలో అనంతపురం బాలుర విభాగంలో నెల్లూరు జట్లు ఛాంపియన్షిప్ కైవశం చేసుకున్నాయి. విజ్ఞాన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ చైతన్య, వేదాంత సంస్థ వ్యవస్థాపకులు రాజశేఖర్, ప్రకృతి విద్యా సంస్థల అధిపతి శ్రీనివాసులు కలిసి విజేతలకు ట్రోఫీలతో పాటు పథకాలను అందజేసి క్రీడాకారులను అభినందించారు. విజేతల వివరాలు: బాలుర విభాగంలో నెల్లూరు, కర్నూల్, తూర్పుగోదావరి జట్లు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నెగ్గాయి. బాలికల విభాగంలో అనంతపురం గుంటూరు ,ఈస్ట్ గోదావరి జట్లు మొదటి రెండు మూడు స్థానాల్లో నెగ్గాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రగ్బీ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లలిత్ కుమార్ ,కిషోర్ కుమార్, విజ్ఞాన స్కూల్ ఏ.ఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిభ ఉన్న వారికే గుర్తింపు
### - క్రికెట్‌లో క్రమశిక్షణ అవసరం
### - సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు ముగింపు సమావేశంలో ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి



**విశాఖపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** ప్రతిభ ఉన్న వారికే గుర్తింపు ఉంటుందని, క్రికెట్‌లో ఎంతో క్రమశిక్షణ అవసరమని ఏసీఏ కార్యదర్శి ఎస్సార్ గోపీనాథ్‌రెడ్డి వెల్లడిరచారు. వీడీసీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు ముగింపు సమావేశం శనివారం విశాఖలోని డాక్టర్ వైఎస్సార్%-%ఏసీఏ%-%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా ప్రతిభ కలిగి, గుర్తింపు లేని క్రికెటర్లకు రైజింగ్ స్టార్స్ పేరిట ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఇటీవల ఓ చక్కటి వేదిక కల్పించామని ఆయన స్పష్టం చేశారు. ఏసీఏ విడుదల చేసిన వేలం అర్హత జాబితాలో లేని ఆటగాళ్లకు ట్రయల్స్ నిర్వహించి ప్రతిభ చూపిన ఏడుగురికి ఏపీఎల్–3 వేలంలో స్థానం కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రతి క్రీడాకారుడి గణాంకాలతో కూడిన పూర్తి సమాచారాన్ని నిక్షిప్తం చేసేందుకు వీలుగా ఈ సారి సరికొత్త సాఫ్ట్ వేర్‌ను వినియోగించనున్నట్టు తెలిపారు. అనంతరం క్రీడాకారులకు సర్టిఫికెట్లు, కోచ్‌లకు జ్ఞాపికల్ని అందజేశారు. కార్యక్రమంలో ఏసీఏ గేమ్ డెవలప్‌మెంట్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.కుమార్, వీడీసీఏ అధ్యక్ష, కార్యదర్శులు పి.విష్ణుకుమార్‌రాజు, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించం
### ఎన్నికల అనంతరం గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఉండాలి

**పాతపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** శనివారం నాడు ఎగ్జిట్ పోల్, జూన్ 4న ఎన్నికల ఫలితాలు, వెలువడనున్న సందర్భంగా పాతపట్నం పోలీస్ స్టేషన్లో సిఐ, ఎస్ఐ సంయుక్తంగా కలసి ప్రెస్స్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా సీఐ నల్లి సాయి మాట్లాడుతూ, ఫలితాల వెలువడిన నాడు విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడం,బాణాసంచా కాల్చడం డీజేలు వంటివి ఉపయోగించి రోడ్లపై నృత్యాలు చేయటం వాటివి చేయకూడదని, ఎన్నికల నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయని గొడవలు పడి రౌడీషీట్, ఓపెన్ చేసే స్థాయికి తెచ్చుకోవద్దని, ఎన్నికల అనంతరం గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యమని జూన్ 3 నుంచి 5వ తారీఖు వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అనవసరంగా ప్రజలు గుమి గూడి తిరగ వద్దని హెచ్చరించారు ఈ మూడు రోజులు మద్యం షాపులు బంద్ చేస్తారని చెప్పారు. అక్రమ మద్యం రవాణాపై నిఘ ఉంచామని అలాగే. వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్ లు పెట్టిన చర్యలు తప్పవు అన్నారు. గ్రామాల్లో ఉన్న పలు రాజకీయనాయకులు, వారి అనుచరులు హుందాగా వ్యవహరించి గొడవలు నివారించి పోలీసులకు సహకరించాలన్నారు.



గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని ఒకవేళ గొడవలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలన్నారు. ఓటింగ్ సమయంలో మండల ప్రజలు చాలా హుందాగా వ్యవహరించారని ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, మా తరుపున మండల ప్రజలకు ధన్యవాదములు తెలియచేసారు ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు ఎస్ఐ మహమ్మద్ యాసిన్ పాల్గొన్నారు.

# లగుడు ఎర్రంనాయుడు ఆశయ సాధనకు కృషి చేయాలి
### సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ



**గొలుగొండ, జూన్ 1, మేజర్‌న్యూస్:** సీపీఐ నాయకులు, గొలుగొండ మాజీ ఎంపీపీ లగుడు ఎర్రంనాయుడు ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామానాయుడు అన్నారు. శనివారం గొలుగొండ మండలం కృష్ణదేవిపేట గ్రామంలో లగుడు ఎర్రంనాయుడు 11వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రంనాయుడు స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రంనాయుడు నిరంతరం పేదల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కరించే అందుకే ముందుండేవారిని ఈ సందర్భంగా కొనియాడారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూనే పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేశారని చెప్పారు. దీనిలో భాగంగానే సిపిఐపార్టీ ఆధ్వర్యంలో రష్యాలో జరిగిన సమావేశంలో కూడా పాల్గన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎల్‌వి.రమణ, మాజీ మండల పార్టీ కార్యదర్శి లగుడు శ్రీను, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు జి.రాధాకృష్ణ, మండల పార్టీ కార్యదర్శి మేకా భాస్కరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, కుటుంబ సభ్యులు పాల్గన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**దేవరాపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవరాపల్లి, తిమిరాం, ములకలాపల్లి, మామిడిపల్లి, గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రైవాడ పంచాయతీ శివారు కొల్లివానిపాలెంలో గ్రామస్తులు ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. పురోహితులు లక్ష్మీపతి శర్మ, పాకల కామేశ్వరరావు శర్మ, అఖిల్, పూజలు చేయించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. భక్తులు యావన్మంది పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని స్వీకరించారు.

# మాకనపల్లిలో నిత్యవసర వస్తువుల పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** మారుమూల గిరిజన గ్రామం మాకనాపల్లిలో గాజువాక వెంపలి నగర్ కు చెందిన గల్లా శంకర సాయి రాం ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర వస్తువులను అందజేశారు. అనాగరికంగా ఉన్న ఆగ్రామాన్ని దత్తత తీసుకొని ప్రతి నెలావారు నిత్యావసరాలను అందిస్తామన్నారు. సుధీర్ఘ ప్రాంతమైన ఆగ్రామానికి చేరుకొని వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు, త్రాగునీరు ఇబ్బందులు ఉన్నాయని గిరిజనులు తెలిపారు. సత్యసాయి పూజలు చేసి అనంతరం అన్నసమా రాధన నిర్వహించారు. రామారావు, సూరిబాబు, మనోహర్, రమేష్నాయుడు. లెక్కల సత్యన్నారాయణ. రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములు సమేత
# హనుమాన్ దర్శించిన భరత్



**అనకాపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా అనకాపల్లి పట్టణంలోని చేపల బజార్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి ఆలయాన్ని అనకాపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ శనివారం సందర్శించారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సారా స్థావరాలపై పోలీసులు దాడులు



**మెలియాపుట్టి, జూన్ 1, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలో గల నేలబొంతు కొండల్లో సారా తయారు స్థావరా లపై శనివారం ఎస్.ఈ.బి పోలీసు లు ముమ్మర దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 1800 లీటర్ల బెల్లం ఊటల ను, 30 లీటర్ల నాటు సారా ను ధ్వంసం చేసినట్లు టెక్కలి, సెబ్ సీఐ జి. రాజశేఖర్ నాయుడు తెలిపారు. ఎక్కడైనా నాటు సారా తయారు చేస్తున్నట్లు సమా చారం వస్తే సమాచారం అందించాలని కోరారు. గిరిజన యువత చెడు వ్యసనా లకు దూ రంగా ఉండాలన్నారు నాటు సారా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పలాస ఎస్.ఈ.బి. సీఐ. పి. రామ చంద్ర కుమార్, టెక్కలి ఎస్సై జి. గణేష్, ఎస్ ఈ బి. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఇంటి వద్ద నుంచే
# ఆన్‌లైన్‌లో వాహనాల ఫైనాన్స్
### బ్యాంకు ఆఫ్ బరోడా రీజినల్ హెడ్ పీకే పధాన్




**విశాఖపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఏ ఫైనాన్స్ కోసమైనా ఖాతాదారులు తమ ఇంటి వద్ద నుంచే తమ బ్యాంకు ద్వారా డిజిటల్ లావాదేవీలు నిర్వహించుకోవచ్చని బ్యాంకు ఆఫ్ బరోడా రీజినల్ హెడ్ పీకే పధాన్ స్పష్టం చేశారు. శనివారం ఇసుకతోట మెయిన్‌రోడ్డు వద్ద ఉన్న మోడీ టయోటా షోరూంలో ఆయన కొత్తగా 'ట్కెజార్' అనే కారును లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టొయోటా కంపెనీతో తమకెప్పటి నుంచో అనుబంధం ఉందని, టర్బో యాస్పిరేట్ ఇంజిన్‌తో కూడిన ట్కెజార్ కారులో ఎన్నో ఫీచర్స్ ఉన్నాయని, ధర కూడా అందుబాట్లోనే ఉంటుందని కొనియాడారు. సేల్స్ విభాగ జీఎం విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఏపీ, తెలంగాణాలో మోడీ టయోటాకు ఎన్నో బ్రాంచీలున్నాయని, త్వరలో గాజువాక, విజయనగరంలోనూ శాఖల్ని తెరుస్తామన్నారు. అర్బన్ క్రూజియర్ పేరిట రిలీజ్కెన ఈ ట్కెజార్ కారు వాహన ప్రియుల్ని ఎంతగానో ఆకర్షిస్తుందన్నారు. వివిధ రకాల సెగ్మెంట్లతో పాటు నగరంలోని సర్వీస్ పీపుల్‌కు ఉపయోగపడేలా వాహనం ఉంటుందని, విశాఖ, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఇప్పటికే తమ వ్యాపారం పుంజుకుందని, కేవలం 20నెలల్లోనే తాము ఐదో ర్యాంకుకు చేరుకోగలిగామన్నారు. బీమా, సర్వీస్ పరంగా అంతా టయోటా సేవల్నే ఉపయోగించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఆచారి, వికాస్, జార్జి తదితరులు పాల్గొన్నారు.